# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, మార్చి 29, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- V నంబరు -- 5

శక సంవత్సరము - 1927, చైత్రం - 8

## TUESDAY, THE 29th MARCH, 2005

### 12 L.A. III S. VOL-- V No. - 5

**8 - Chaitra , 1927 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్<br>శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( మూడవ సమావేశపు : ఇరవై తొమ్మిదవ రోజు )

మంగళవారము, మార్చి 29, 2005

సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

29-3-2005

విషయ సూచిక


1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

5. కమిటి నివేదికల సమర్పణ

ప్రభుత్వ లెక్కల సమితి నివేదికల సమర్పణ

6. ప్రభుత్వ బిల్లు

2005, ఆంధ్రప్రదేశ్ శ్రీ వెంకటేశ్వర పశుసంవర్ధక విశ్వ విద్యాలయం బిల్లు

(ప్రతిపాదించబడినది)

7. 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. XVIII (18) – గృహనిర్మాణం

అభ్యర్థన నెం. XXII (22) – గిరిజన సంక్షేమం

అభ్యర్థన నెం. XXV (25) – మహిళా, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమం

అభ్యర్థన నెం. XXIV (24) – అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం

అభ్యర్థన నెం. XXI (21) – సాంఘిక సంక్షేమం

అభ్యర్థన నెం. XXIII (23) – వెనుకబడిన తరగతుల సంక్షేమం

అభ్యర్థన నెం. XXXV (35) – ఇంధనం

అభ్యర్థన నెం. XXXIII (33) – పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల

అభ్యర్థన నెం. XXXIV (34) – చిన్నతరహా నీటిపారుదల

అభ్యర్థన నెం. XI (11) – రోడ్లు, భవనాలు, ఓడరేవు

అభ్యర్థన నెం. XXXI (31) – పంచాయతీరాజ్

అభ్యర్థన నెం. XVII (17) – పురపాలక, పట్టణాభివృద్ధి

అభ్యర్థన నెం. XXX II (32) – గ్రామీణాభివృద్ధి

అభ్యర్థన నెం. VI (6) – ఆబ్కారి పాలన

అభ్యర్థన నెం. X (10) – హోం పాలన

అభ్యర్థన నెం. VII (7) – వాణిజ్య పన్నుల నిర్వహణ

అభ్యర్థన నెం. V (5) – రెవిన్యూ, రిజిస్ట్రేషన్, సహాయం

అభ్యర్థన నెం. VIII (8) – రవాణానిర్వహణ

అభ్యర్థన నెం. XXXIX (39) – ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు

అభ్యర్థన నెం. XL (40) – ప్రభుత్వరంగ సంస్థలు

అభ్యర్థన నెం. XXXVII (37) – పర్యాటన,కళలు, సంస్కృతి

అభ్యర్థన నెం. XXXVI (36) – పరిశ్రమలు, వాణిజ్యం

అభ్యర్థన నెం. XXVI (26) – మతసంబంధ ధర్మాదాయాల నిర్వహణ

అభ్యర్థన నెం. XXIX (29) – అడవులు, శాస్త్ర , సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం

అభ్యర్థన నెం. XX (20) – కార్మిక, ఉపాధి కల్పన

అభ్యర్థన నెం. XVI (16) – వైద్యం, ఆరోగ్యం

అభ్యర్థన నెం. XII (12) – పాఠశాల విద్య

అభ్యర్థన నెం. XIX (13) – ఉన్నత విద్య

అభ్యర్థన నెం. XV (15) – క్రీడలు, యువజన సేవలు

అభ్యర్థన నెం. XIV (14) – సాంకేతిక విద్య

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. II | (2) | – | గవర్నరు, మంత్రి మండలి |
| అభ్యర్థన నెం. III | (3) | – | న్యాయ పాలన |
| అభ్యర్థన నెం. IV | (4) | – | సాధారణ పాలన, ఎన్నికలు |
| అభ్యర్థన నెం. XIX | (19) | – | సమాచార, పౌరసంబంధాలు |
| అభ్యర్థన నెం. I | (1) | – | రాష్ట్ర శాసన మండలి |
| అభ్యర్థన నెం. IX | (9) | – | విత్తపాలన, ప్రణాళిక, సర్వేలు, గణాంకాలు |

(ఆమోదించబడినవి)

8. 2004-2005 సం.పు అనుబంధ వ్యయపు అంచనాలపై చర్చ

-----------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received. The adjournment motion given notice of by Dr. N. Janardhan Reddy & others regarding alleged large scale misappropriation of funds in the preparation of designs and estimates for irrigation projects including irrigation tenders and payment of mobilisation advances and the failure of the Government in providing water for irrigation as promised has been disallowed.

The other adjournment motion given notice of by Sri G. Kishan Reddy regarding the suicide of Ausali Narsaiah of Kollapur village, Nizamabad District due to harassment by vigilance officials of electricity department for not paying the electricity charges in view of the promise for waiver of electricity charges for one bulb holdings has also been disallowed.

The other adjournment motion given notice of by Sri Komireddi Ramulu regarding the lift irrigation schemes in Valgonda, Damrajapall Dabba, Ibrahimpatnam, Atmakur, Govindaram Ambaripet and other villages of Metpalli constituency in Karimnagar District has also been disallowed.

The Members are aware that some of the adjournment motions raised by them have been listed in today's agenda.

(తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులందరూ లేచి, అడ్జర్నుమెంటు మోషనును అనుమతించాలని అభ్యర్థించారు.)

Yes, it is already listed in the agenda. మీరు లేవనెత్తిన అంశం ఈ రోజు అజెండాలో ఉంది. అది టేకప్ చేయవచ్చు.

శ్రీ ఇ. దయాకర రావు (వర్ధన్నపేట): మీరు న్యాయం చేయాలి.

డా. ఎన్. జనార్దన రెడ్డి (నాగర్‌కర్నూలు): ఎట్లా సార్ ఇది?

MR. SPEAKER: It is already listed. ఎజెండాలో చూడండి. After question hour, we are taking up 304 and the Government will make statements. Question No.2449.

డా. ఎన్. జనార్దన రెడ్డి : 20 రోజుల నుంచి రిక్వెస్టు చేస్తున్నాం.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### అనాధలకు రిజర్వేషన్లు

ప్రశ్న నెం.60(2449)

Sri E. Pratap Reddy (Atmakur)- Will the Hon'ble Chief Minister be pleased to state:

(a) Whether it is a fact that the Orphans are classified as not belonging to any caste as their actual caste is not know.

(b) Whether it is also a fact that because of this they are deprieved of the benefits in Education and Employment; and

(c) If so, the action proposed to be taken by the Government in this regard.

**MINISTER FOR TURISUM (DEPUTISING THE HON. CHIEF MINISTER)(DR. J. GEETHA REDDY ):**

(a) Yes, sir.

(b&c) There are certain education facilities specially provided to the Orphans by giving them admissions in "Anandanilayams" and VM Residential schools run by the Social Welfare Depart ment.

The matter regarding providing benefits to Orphans in Employment will be examined separately.

## సభా కార్యక్రమము

డా. ఎన్. జనార్దన రెడ్డి : ఇరిగేషను అంటే ఎందుకు సార్ నీళ్లకంత భయం?

మిస్టర్ స్పీకర్ : ఇది ఆల్‌రెడీ ఎజెండాలో ఉంది. After question, we will take it up. ప్రశ్నోత్తరాల తర్వాత చూద్దాము. కూర్చోండి.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) : హౌస్ మూడ్ చూడకుండా చేస్తే ఎట్లా సార్?

MR. SPEAKER: I have already made it clear. It is there in the agenda and we will take it up after completing the question hour. ఈరోజు అజెండా చూడండి. We will take up.

డా. ఎన్. జనార్దన రెడ్డి : అధికార పక్షానికి ఎందుకు మద్దతు ఇస్తున్నారు సార్? మీరు మా రెస్క్యూకి రారా సార్?

MR. SPEAKER: How do I clear your doubts. Minister for Legislative Affairs.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా.

శ్రీ ఇ. దయాకరరావు: వారేం చెబుతారు సార్?

మిస్టర్ స్పీకర్ : వారు లెజిస్లేచర్ మినిస్టర్. వారేం చెబుతారంటే ఎట్లా? I have called him. This is not proper on your part. వారేం చెబుతారంటే వారు లెజిస్లేచర్ మినిస్టర్. This is not the way. ఇది బాగుండదు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, శాసనసభలో సభ్యులు మాట్లాడవలసిన తీరును కొంచెం సరి చేసుకోవాలి. ముఖ్యంగా నాగం జనార్దన రెడ్డి గారు 'ఎందుకు మీరు ప్రభుత్వ పక్షానికి మద్దతు నిస్తున్నారు' అని నేరుగా ఛైర్‌ని ప్రశ్నించడమే కాకుండా, బయట కూడా అనేక జుగుప్సాకరమైన ప్రకటనలు చేస్తున్నారు. అందువల్ల ఈ సభాగౌరవం మంట కలుస్తోంది. ఏదైనా ఉంటే నిబంధనల ప్రకారం ప్రస్తావించమనండి. వారికి ఏం జవాబు చెప్పాలో అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కాని మర్యాద లేకుండా, చదువులు, సంస్కారం అనేవి అర్థం కాకుండా ఏది పడితే అది మాట్లాడితే? ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధిని నేను. ప్రభుత్వంలో బాధ్యత కలిగిన శాసన సభా మంత్రిగా, స్పీకరు గారి అనుమతితో మాట్లాడితే మీ నోటికి వచ్చినట్లు మాట్లాడతారా?

శ్రీ ఇ. దయాకరరావు: ఏం మాట్లాడేరండీ?

శ్రీ కె. రోశయ్య : దయాకరరావు గారూ, మర్యాద నేర్చుకోండి. మర్యాద, మర్యాద నేర్చుకోండి. నిన్న నర్సిరెడ్డి గారు ఛైర్‌లో ఉన్నపుడు ఏం మాట్లాడేరో లోకం అంతా చూస్తోంది.

MR. SPEAKER: I will come to you. మీరు అడ్జర్నుమెంటు మోషను ఇచ్చారు. అది డిసెలవ్ అయిన తర్వాత, ఈ రోజు అజెండాలో అది లిస్ట్ అయింది. లిస్ట్ అయినపుడు -- even though mike was not given to you the kind of comments, which you have made are not healthy one. I am sorry to say.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, మొన్న మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇస్తారన్నారు. తమరి జిల్లాలోనే ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నాడు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్) : స్పీకర్ సర్, తమరిని రిక్వెస్టు చేస్తున్నాం. మొదటి నుంచీ కూడా, తమరి ఛాంబరులో కలిసినా, ఇక్కడైనా కూడా రిక్వెస్టు చేస్తున్నాం. టెండర్సులో అవినీతి జరుగుతోంది. ఇది ముఖ్యమైన అంశం. మాకు అవకాశం ఇవ్వమని మొదటి రోజు నుంచీ అడుగుతున్నాం. ఫస్టుడే బిఎసి జరిగిన రోజే ప్రాధాన్యతా క్రమంలో దీన్ని ప్రధానంగా మెన్షన్ చేశాము. ఇక హౌసు రెండు రోజులే ఉంది. ఎజెండాలో ఈ రోజు కొత్తగా లేదు. రోజూ ఉంటోంది. 3-4 రోజుల నుంచి 610 జీవో మీద చర్చ జరిగింది. దానికి ఏం జవాబు చెప్తామో తెలుసు. టైము 3 రోజులు ఎట్లా పోయిందో తెలుసు. మా ఆందోళన ఒక్కటే. తమరు అర్థం చేసుకోవాలని విన్నవించుకుంటున్నాం ఛైర్‌కి. ఇది కీలకమైన అంశం. కొన్ని వేల కోట్ల రూపాయల అవినీతి జరుగుతోంది. చర్చించుకుందాం.

MR. SPEAKER: Don't get into the subject. Your request is well taken. దేవేందర్ గౌడ్ గారూ, నా సజెషన్ ఏమిటంటే, we will finish the question hour. There are lots of requests, according to which the Government is allowed today to make statements and 304s are also listed in the agenda. Today, we wanted to have evening sitting but you have made a request to put off evening sitting because you have organization work today and your request is considered. We will continue for maximum time today and try to finish off the agenda as far as possible. Now, let us get into the question hour.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్, మా రిక్వెస్టు ఏమిటంటే, తమరే చెప్పండి. కోఆపరేట్ చేస్తాము. నిన్న మొన్న చూశారు. ఏదైనా ఇంపార్టెంట్ అజెండా ఉన్నపుడు మేము అడ్జర్నుమెంటు మోషన్సు కూడా ఇవ్వలేదు. ఈ రోజు ఖచ్చితంగా హామీ తీసుకోవాలని ఇచ్చాం. క్వశ్చన్ అవర్ అయిన వెంటనే, ఇమీడియెట్‌గా 304 స్టార్టు చేయండి.

MR. SPEAKER: You are well versed with the rules. You are aware that 304s listed in the agenda will be taken up today. You wanted that the Government should make a statement before taking up 304s. After the statement by the Government is over, we will take up 304s.

ఉ 8 . 40

శ్రీ టి దేవేందర్ గౌడ్ ః 30 రోజులలో ఒక్క 304 కూడా చెప్పలేకపోతే ఇంతకంటే మా పరిస్థితి ఏమిటి ? టైం ఇవ్వరు . ఇవి చర్చించకుండా ఒక వైపు వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం జరుగుతున్నది .

మిస్టర్ స్పీకర్ ః వియ్ విల్ టేక్ ..

డా ఎన్ జనార్థన రెడ్డి ః సర్, నేనేదో తప్పు మాట్లాడాను అన్నారు . నాకు ఇవ్వండి చెబుతాను .

మిస్టర్ స్పీకర్ ః జనార్థన రెడ్డిగారూ, ఈ టెక్నికాలిటిస్‌లోనే సమయం అంతా పోతుంది . మళ్లీ టైం లేదని అంటారు . అయామ్ సారీ, ప్లీజ్ టేక్ యువర్ సీట్ .

SRI E. PRATAP REDDY: Sir, for question (a) Whether it is a fact that the Orphans are classified as not belonging to any caste as their actual caste is not known. …

( తెలుగుదేశం గౌరవ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER: I am sorry, we have to draw the line somewhere. You cannot cross the borders. I need not enlighten you on that. Kindly understand and take your seats.

డా ఎన్ జనార్ధన రెడ్డి : నేను తప్పు మాట్లాడానని చెప్పారు . ఏమి తప్పు మాట్లాడానో చెబుతాను .

శ్రీ జి కిషన్ రెడ్డి : అధ్యక్షా, ధర్మాపూర్‌లో ఒక రైతుకూలీ విద్యుత్ అధికారుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడు . విద్యుత్ వసూళ్లపై స్టేట్‌మెంట్ ఇప్పిస్తానని మొన్నకూడా తమరు చెప్పారు .

మిస్టర్ స్పీకర్ : క్వశ్చనవర్ పూర్తి కాకుండానే ఇవన్నీ టేకప్ చేయాలంటే ఎట్లా వస్తుంది ? We can take up one subject at a time. Let us finish the agenda.

శ్రీ జి కిషన్ రెడ్డి : తమరు గవర్నమెంట్‌ను ఆదేశించాలి సార్ .

MR. SPEAKER: I am sorry to say that you were casting aspersions on the chair. That is the reason why the Minister has intervened.

శ్రీ ఇ ప్రతాప రెడ్డి : దేశంలో వున్న నీతులన్నీ ఇక్కడ వున్నపుడు చెప్పేవారు . ప్రతిపక్షంలో చూడండి వీరి తీరు ఎట్లా ఉందో ?

మిస్టర్ స్పీకర్ : కిషన్ రెడ్డిగారూ ప్లీజ్ కూర్చోండి . We cannot waste the time like this. క్వశ్చనవర్ పూర్తి అయిన తరువాత కదా ఇవన్నీ వచ్చేది . ఫస్ట్ క్వశ్చనవర్ పూర్తి కానివ్వండి . ఒక ఏజెండా పూర్తి అయితే ఇంకొక సబ్జక్టుకు వెళతారు . అవునండీ you cannot question the chair.

శ్రీ ఇ ప్రతాప రెడ్డి : అట్లా చేయాలి , ఇట్లా చేయాలి, సభా సమయం వృధా చేయవద్దని చెబుతారు . లక్ష్మణరేఖ అంటారు, దానిని దాటి రావద్దని చెబుతారు ? What is this, sir?

మిస్టర్ స్పీకర్ : అయామ్‌సారీ జనార్ధన రెడ్డిగారూ,,.......... సమయం అయిపోయిన తరువాత టైం లేదు అంటే అయామ్ సారీ . ప్రతాపరెడ్డిగారూ, మీ సప్లిమెంటరీ చెప్పండి .

శ్రీ ఇ ప్రతాప రెడ్డి : అధ్యక్షా, the House is not in order. రాష్ట్రంలో ఈనాడు వున్న అనాధ బాలుర గురించి మానవతా దృక్పధంతో చూడాల్సిన పరిస్థితి ఉంది . కానీ వీరు అంతకంటే ఘోరంగా చేస్తున్నారు . ప్రజలు ఎంత బుద్ధిచెప్పినా రానడంలేదు . ఆ దేవుడే చెప్పాలి వీళ్లకు .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : అక్కడ నుండి నలుగురూ నాలుగు రకాలుగా చెబితే ఎట్లా ? దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడినప్పుడు నేను చెప్పాను . క్వశ్చనవర్ తరువాత తీసుకుంటాను అని I made it very clear.

డా ఎన్ జనార్ధన రెడ్డి : 12 గంటల వరకు క్వశ్చనవర్, దాని తరువాత ఆకలి అవుతుంది, ఇంటికి పోవాలి . ఇంతకంటే ఏమీ లేదు .

MR. SPEAKER: Do you want me to continue with the agenda or not? You wanted mike to speak some thing, another Member wanted mike to take up discussion on tenders and some body wants to take up something else. First of all, you sit down and settle yourselves. This is not proper.

డా ఎన్ జనార్థన రెడ్డి : నాకయితే మైక్ ఇవ్వండి . నన్ను ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు . నేను తప్పు మాట్లాడానని అన్నారు . నాకు మైక్ ఇవ్వండి .

మిస్టర్ స్పీకర్ : క్వశ్చనవర్ తరువాత టేకప్ చేద్దాము . I need not read the agenda. It is placed on the table. Please see the papers.

శ్రీ ఇ ప్రతాప రెడ్డి : స్పీకర్ సర్, హౌస్ ఆర్డరులో లేదు . మళ్లీ బయటకు వెళ్లి ప్రజా సమస్యలు చర్చించడానికి రాలేదు అంటారు . ఈ విధంగానేనా డిస్కస్ చేసేది ? చెప్పండి .

MR. SPEAKER: After question hour is over, we are going to take up other items of agenda.

( అంతరాయం )

శ్రీ ఇ ప్రతాప రెడ్డి : ఏమిసార్ ఈ అరుపులు, హౌస్ ఆర్డరులో లేదు . వారికి ఎన్నిసార్లు చెప్పినా ప్రతిపక్షంలో ఏ విధంగా వుండాలో అర్థం కావడంలేదు . ఏమిటి ఈ కాకిగోల ?

( టెండర్ల అవినీతిపై చర్చ జరగాలి . ముఖ్యమంత్రిగారి దోపిడీపై చర్చ జరగాలి అని తెలుగుదేశం పార్టీ నుండి నినాదాలు చేయసాగారు )

MR. SPEAKER: You don't want the question hour. మాకు సమయం ఇవ్వరు అంటారు . నేను తీసుకుంటానని చెప్పాను . ప్రశ్నోత్తరాల తరువాత ఎజెండా చూడండి . What is this? క్వశ్చనవర్ కానివ్వండి . కావాలంటే ఈవెనింగ్ పెట్టుకుందాము . What do you want me to do now?

( జరగాలి, జరగాలి, టెండర్లపై చర్చ జరగాలి అని తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ : ప్రతాప రెడ్డిగారూ.........

శ్రీ ఇ ప్రతాప రెడ్డి : క్వశ్చనవర్ ముఖ్యం కాదా సార్ ? ప్రజా సమస్యలే కదా సార్ . రోజు ఏమిటి సార్ ఈ తమాషా , అధికారంలో ఉన్నపుడు ఎన్నో మాటలు చెప్పారు . ధ్యానం చేయాలి, యోగా చేయాలని అన్నారు . ఏమిటి సార్ ? అపోజిషన్‌కు పోతే అదంతా మారిపోయిందా ?

శ్రీ కె రోశయ్య : అధ్యక్షా, సభలో నిజంగా చర్చ కావాలని ఉంటే ఇది మాత్రం పద్ధతి కాదు . నిబంధనల ప్రకారంగా తమతో మాట్లాడి మీ ఆదేశాల ప్రకారంగా ఇన్‌క్లూడ్ చేయించుకోవచ్చు . అంతే కానీ సభ ప్రారంభం కాగానే వారి ఇష్టం వచ్చిన రీతిలో నినాదం చేస్తూ, చర్చ జరగాలి చర్చ జరగాలి చర్చ జరగాలి అని చర్చ జరగకుండా నినాదాలు చేస్తూ, వారు చెప్పినట్టే సభ నడవాలి లేకపోతే నడవడానికి వీలులేదు అనే నిరంకుశమైన, దురదృష్టకరమైన ధోరణితో, ఈనాడు ప్రతిపక్షం

వ్యవహరిస్తుంది . దీనివలన సభ హుందాతనం పెరగదు . చర్చకు దోహద పడదు . చర్చ కావాలని లేదు . సభను అభాసుపాలు చేసి, సభ నిర్వహణకు అడ్డుతగులడమే పనిగా పెట్టుకున్నారు . ఏ అంశం పైన ఆసక్తి లేదు . నెలా పదిహేను రోజుల నుండి సభ జరుగుతూ ఉంటే ఏ ఒక్క రోజైనా నిబంధనలకు అనుగుణంగా నడుచుకోడానికి ప్రయత్నం చేశారా ? మొదటిరోజు నుండి ఈ రోజు వరకు నిబంధనలు వారికి అక్కరలేదు . అవన్నీ పక్కనబెట్టి వారి ఇష్టం వచ్చినట్లు వ్యవహారం చేస్తున్నారు . ఇది ఏ మాత్రం గౌరవప్రదం కాదు . కాదని సిన్సియర్‌గా అనుకుంటే, చర్చ జరగాలని ఉంటే ప్రశ్నోత్తరాల కార్యక్రమం అయిన తరువాత తమ అనుమతితో ఏ సమస్యపైన అయినా కూడా చర్చించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సంసిద్ధంగా ఉందని అనేకసార్లు చెప్పాను, మరొకసారి మనవిచేస్తున్నాను .

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) : స్పీకర్ సర్, ఈ రోజు నేను టిడిపి సోదరులకు విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, అన్ని డిమాండ్లు గిలెటిన్ అయ్యే పరిస్థితి ఉంది . సంక్షేమానికి సంబంధించి మంత్రుల వరకు మిగిలి వున్నారు, వారు ఏమి చెబుతారో అని ఎస్‌సి ఎస్‌టి, మైనారిటీలు అంతా, హౌసింగ్‌కు సంబంధించి ఏదో కొంత చెబుతారేమో అని ఆతృతగా ఎదురుచూస్తున్నారు . చేతివృత్తుల వారు జనాభాలో సగభాగానికి ఉండి అనేకరకాలుగా ఇబ్బందులతో గురౌతున్న విషయం తెలుసు . పేదలు పరిష్కారమార్గం వస్తుంది అని ఎదురుచూస్తున్నారు . ప్రతిపక్షం చెబుతున్నది కూడా ప్రధానమైన సమస్యే . ప్రజా ధనం దుర్వినియోగం కావద్దని చెబుతున్నారు బాగుంది . దుర్వినియోగం కాకుండా కాపాడాల్సిన బాధ్యత మన మీద ఉంది . తమరు అనుకోకుండానో, అనుకునో ఎట్లాగో 304 లిస్ట్ చేశారు . నేను అనేది ఈ 304 ఇంతకుముందే టిడిపి నుండి వచ్చి వుంటే ఇంకా బాగుండేది .

ఉ.8.50

ఇప్పుడే పెద్దలు దేవేందర్‌గౌడ్ గారు చెప్పారు. మేము మొదటి నుంచీ చెబుతున్నాము. ఈ సబ్జక్ట్ అప్పుడే టేకప్ చేసి వుంటే సమస్య మనకు ఈపాటికి పరిష్కారమై వుండేది. ఈ రోజు ప్రజలకు సంబంధించిన చాలా సమస్యలు చర్చించవలసి వుంది. ప్రత్యేకంగా ఈ రోజు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవిరిచిన రోజుగా సోదర శాసన సభ్యులు వచ్చిన అవతారం చూస్తేనే అర్థమవుతోంది. సర్, ఈవాళ రాత్రి 10గంటలైనా సరే మనకు పరవాలేదు, మనం క్వశ్చన్ అవర్ పూర్తి చేసుకుందాము. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు రామారావు గారి ఆశయ సాధనకు కనుక వారు కట్టుబడి వుంటే, ఈ సమస్య మీద మనం తప్పకుండా చర్చిద్దాము, అందుకు సహకరించవలసిందిగా వారిని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి) : అధ్యక్షా, ఈ అసెంబ్లీ సమావేశాలు దాదాపుగా ముగుస్తున్న దశలో వున్నాయి. రేపటితో మనకు అప్రాప్రియేషన్ బిల్స్‌కు సంబంధించిన కార్యక్రమాలు పూర్తవుతాయి. ఎల్లుండి ఒక్క రోజూ మనకు గ్రీవన్సెస్ డే. అందువల్ల ఈవాళా, రేపూ మనం ప్రజా సమస్యలను గురించి చర్చించే అవకాశం వుంది.

ఇప్పుడు పరిస్థితి ఏమిటంటే, ప్రధాన ప్రతిపక్షానికి సంబంధించిన గౌరవ సభ్యులు ఈ టెండర్లకు సంబంధించిన అంశాన్ని చర్చించాలని అంటున్నారు. దానిని 304లో పెట్టారు. దానికి మీరు సమయాన్ని కేటాయిస్తే సరిపోతుంది. మనం దానికి కొంత సమయాన్ని కేటాయించి, ఒక టైమ్ లిమిట్ పెడితే డిస్కస్ చేయవచ్చు. ఎందుకంటే, అది కూడా చాలా ప్రధానమైన అంశం కాబట్టి, ప్రభుత్వానికి కూడా దానికి జవాబు చెప్పవలసిన అవసరం వుంది. 4, 5 రోజులుగా ఆర్టిజాన్స్‌కు సంబంధించిన అంశం ఎజండాలో వస్తోంది. ఆర్టిజాన్స్ గ్రామీణ ప్రాంతాలలో ఇబ్బంది పడుతున్న పరిస్థితి వుంది కాబట్టి అది కూడా ప్రాధాన్యతను సంతరించుకుందది.

సర్, ప్రధాన ప్రతి పక్షం వారు ఒక అంశాన్ని లేవనెత్తారు. అటువైపు వారు కాని, ఇటు వైపు వీరు కాని సభా సమయాన్ని వృథా చేయకుండా, వాద ప్రతివాదాలతో సభా సమయం వృథా కాకుండా ప్రధానమైన అన్ని అంశాలూ చర్చించే విధంగా ఒక టైమ్ లిమిట్ పెట్టి చర్చకు అనుమతించండి. ఒక్కొక్క 304 మీదా గంటసేపో, గంటన్నర సేపో మాట్లాడించండి. మేము కూడా మా అభిప్రాయాలను చెబుతాము. అప్పుడు టెండర్ల సమస్య కాని, చేతి వృత్తులకు సంబంధించిన వారి సమస్య కాని డిస్కషన్‌కు వస్తాయి. సభ సజావుగా నడిపించడానికి ప్రభుత్వం వైపు నుంచి కూడా ప్రయత్నం చేయాలి. సర్, ఈ క్వశ్చన్ అవర్ చాలా ముఖ్యమైనది. రేపు ఈ క్వశ్చన్ అవర్ వుంటుందని నేను భావించడం లేదు.

అందుచేత ఈ క్వశ్చన్ అవర్ వృథా అయ్యేలా చేయడం మంచిది కాదు. అందువల్ల తమరు సభ సజావుగా నడిచేందుకు త్వరగా ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది చాలా ప్రధానమైన సమస్య. అసెంబ్లీ కొత్తగా ఫార్మ్ అయిన తరువాత జరిగిన సెషన్ ఇరిగేషన్ ప్రాజక్టులతో ప్రారంభమైనది. సెకండ్ సెషన్‌లో కూడా ప్రభుత్వం ఇరిగేషన్ టెండర్లతోనే ముందుకొచ్చింది. 20 రోజుల క్రిందట మా అపోజిషన్ లీడర్ గారు దీని విషయంలో వ్రాత పూర్వకంగా ఇవ్వడం జరిగింది.

సర్, మనం మద్దతు ధరల గురించి మాట్లాడాము. మిర్చి రైతులు నష్టపోతున్నారు. వారి ఉత్పత్తులను వారు కాల్చేసుకుంటున్నారు, తగలబెట్టేసుకుంటున్నారు. కాని ఈ రోజు మంత్రి గారు మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా చర్చ వుండాలని అంటున్నారు. మేము నిబంధనలకు అనుగుణంగానే ఎంత బాగా సహకరించామో మీరు రికార్డులను పరిశీలించండి. మేము ఎడ్జర్నమెంట్ మోషన్స్ కూడా ఇవ్వకుండా ఈ అంశం చర్చకు రావాలని సహకరించాము. అయినా కూడా మా ప్రయత్నం సఫలీకృతం కాకుండా ప్రభుత్వం అడ్డుకుంటోంది. మేము మా ఎడ్జర్నమెంట్ మోషన్‌ను నిబంధనలకు అనుగుణంగానే ఇచ్చాము. ఈ హౌజ్‌ను ఎడ్జర్న్ చేయండి. ఇరిగేషన్ ప్రాజక్టుల విషయంలో, టెండర్ల విషయంలో ఈ ప్రభుత్వం అవినీతిలో కూరుకునిపోయి వుంది.

MR. SPEAKER: You have made your point. I am not allowing the debate. The question before the House is how to take up Agenda. After Question Hour, we have 304 and Statement will be given.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సర్, మేము ఎంత సహకరించామంటే, నరసింహయ్య గారికి తెలుసు. టెండర్ల ఇష్యూను రెండవ ఇష్యూగా పెట్టుకున్నాము. సంక్షేమానికి సంబంధించిన అంశాన్ని మొదటి 304గా పెట్టి, మా ఇరిగేషన్ టెండర్లకు సంబంధించిన అంశాన్ని రెండవ 304గా పెట్టుకోడానికి మేము అంగీకరించాము.

MR. SPEAKER: Let us not get into argument. You are wasting too much of time.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : సర్, ఈవిషయంలో కూడా ఇంతకు ముందర క్లియర్‌గా ఒక రూలింగ్‌ను అడిగాము. ఒక సబ్జక్ట్ మీద పదే పదే ఎడ్జర్నమెంట్ మోషన్స్ ఇవ్వవచ్చా అనే విషయం మీద రూలింగ్ అడిగాము. కాని ఇక్కడ విషయం ఏమిటంటే, వారు ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చిన అంశం ఈ రోజు ఎజెండాలో వుంది. అటువంటి అంశంపై వారు ఎడ్జర్నమెంట్ మోషన్ ఇవ్వవచ్చా ? అంటే, వారి దగ్గర డిస్కస్ చేయడానికి సబ్జక్ట్ లేదు. డిస్కషన్‌కు వస్తే వారి బ్రతుకులు బయట పడతాయి. సబ్జక్ట్ లోకి వెళ్లకుండా వారు గొడవ చేద్దామని అనుకుంటున్నారు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR. SPEAKER: Let us go on to the Question Hour. We are now taking up the Question Hour. After Question Hour, Statement will be given.

DR. N. JANARDHAN REDDY: Let me complete first.

MR. SPEAKER: You have made your point very clear.

SRI N. KIRANKUMAR REDDY (Vyalpadu): In Koul and Shakdher at second paragraph in page No. 510, it is stated that the Motion should not anticipate the matter which has been previously appointed for consideration.

(INTERRUPTIONS)

( తెలుగుదేశం సభ్యులు '' దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం '' అని బిగ్గరగా నినాదాలు చేసారు )

సర్, వారు కేవలం పాయింట్ ఆఫ్ ఆర్డర్ కూడా వినకూడదనుకుంటే నేనేమీ చేయలేను. It is unfortunate that on their formation Day, if Sri N.T.Rama Rao is alive today, he would have abolished Telugu Desam Party. సర్, వారి ప్రవర్తనను కనుక చూసి వుంటే, ఎన్.టి.రామారావు గారు తెలుగుదేశం పార్టీని అబాలిష్ చేసి వుండే వారు. మంచీ, మర్యాదా వుండాలి కదా ?

( తెలుగుదేశం సభ్యులు పోడియం వద్ద బైఠాయించారు )

శ్రీ కె.రోశయ్య : సర్, సభ ప్రారంభం నుంచీ అడ్డుగోలుగా మాట్లాడడం తప్ప, అమర్యాదకరంగా ప్రవర్తించడం తప్ప, సభ్యత, సభా గౌరవాన్ని భంగపరిచేలా ప్రవర్తించడం తప్ప, వారు చేస్తున్న కార్యక్రమం ఏమిటి ? వారికి ఇది ఒక అలవాటుగా మారిపోయింది.

MR. SPEAKER: Please resume your seats. You have to go and take your seats.

ఉ.9.00

( పోడియం వద్ద బైఠాయించిన కొందరు తెలుగుదేశం పార్టీ సభ్యులు ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం దోపిడీ రాజ్యం, దొంగల రాజ్యంఅని అనసాగారు )

మిస్టర్ స్పీకర్: కన్‌ఫ్యూజన్ ఏమీ లేదు. క్వశ్చన్ అవర్ తరువాత మీరు స్టేట్‌మెంట్ ఇవ్వమన్నారు. I have directed the Government to give a statement. After that we will take up 304. ఎన్ని సార్లు చెప్పాలి. టేబుల్ మీద ఉన్నది చూడండి. ఇటీజ్ దేర్ వెరీ క్లియర్, ఇక్కడికి వచ్చి మాట్లాడితే నేను మాట్లాడను.

( అంతరాయం )

మీరంతా మీ మీ సీట్లలో పోయి కూర్చోండి. క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంట్ ఉంది. It is listed in the Agenda. It is very clear. Where is the confusion? It is all in Agenda. టేకప్ చేద్దామని చెప్పాను. అన్నీ అజెండాలో ఉన్నాయి.

The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 09.01 AM).

*(The House re-assembled at 9.18 a.m. after the break with the Hon'ble Speaker in the Chair)*

MR.SPEAKER: What can I do? It is in the agenda. It will come in one hour time.

(INTERRUPTIONS)

DR.(MRS.)J.GEETA REDDY: Shall I answer again?

MR.SPEAKER: You have already given the reply.

(INTERRUPTIONS)

The agenda is very clear. If you allow to finish the agenda, it will come up. It will be taken up. The Chair has made the issue very clear. Now, nothing more on this. Let me finish the question hour. We will take it up. You have to have certain kind of discipline. What is this? I have made myself very clear.

శ్రీ ఇ.ప్రతాపరెడ్డి :- అధ్యక్షా, మీరు ఇంత చెప్పినా వారుఈ విధంగా ప్రవర్తించడం ఏమీ బాగాలేదు.

(INTERRUPTIONS FROM DR.N.JANARDHANA REDDY)

MR.SPEAKER: Janardhana Reddy Garu, please take your seat. I have made the issue very clear. After Question Hour, you wanted a Statement. Yes, 304 will be taken up as per the agenda.

ఉ. 9.20

MR.SPEAKER: Are you not aware of it? Why should there be repetition of it? Soon after the Question hour, I will take it up.

(అంతరాయం )

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు అనాధ బాల బాలికల గురించి న్యాయం జరుగుతుందనుకుంటే, ఈ రోజు వారు దానిని కూడా జరగనీయడం లేదు. అధ్యక్షా, అనాధబాల, బాలికల గురించి చెపితే వారికి కనికరం లేదు. వినే ఓపిక

లేదు.  ఇందులో కూడా వారు ఈ రోజు ఈ విధంగా అడ్డం పడితే ఎలాగండీ? ఇది కూడా ప్రజా సమస్యే.  ఎంతో కష్టపడి ఈ క్వశ్చన్ తీసుకు రావడం జరిగింది.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : కన్‌ఫ్యూజన్ ఎందుకు? ఎజెండా చాలా క్లియర్‌గా ఉంది.  మీ టేబుల్ మీద ఎజెండా ఉంది.  ఇప్పటికే ఒక గంట టైం అయింది.

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి : అధ్యక్షా, వాళ్లు కూడా మాట్లాడతారు.  విజన్ 2020 అని మాట్లాడతారు. వారు టోటల్ 420. వాళ్లు కూడా మాకు చెబుతారా?

MR.SPEAKER: The agenda is very clear. We will take it up. You are losing time. I am sorry. I will go as per the agenda. What is this?

(అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, కైండ్లీ understand our problem. మేము చాలా స్పష్టంగా ఒక విషయం మీద చెబుతున్నాం . మీరు పదే పదే ఎజెండా గురించి చెబుతున్నారు.  దాని కోసం మా రిక్వెస్టు , గవర్నమెంటును కూడా మేం రిక్వెస్టు చేస్తున్నాం . ఇది ఒక ప్రధానమైన అంశం . దీని పైన చర్చ జరగాలని మా ఉద్దేశ్యం . క్వశ్చన్ అవర్ దాకా మేము సహకరిస్తామని చెబుతున్నాను.  క్వశ్చనవర్ కాగానే ఇమీడియట్‌గా ఈ అంశాన్ని మీరు టేకప్ చేయాలని మా రిక్వెస్ట్ . ఎందుకంటే గతంలో కూడా మాకు అవకాశం రాకుండా జరుగుతున్నది. ఈ మూడు రోజుల నుంచి ఈ ఎజెండా పేరుతో ఏమి జరుగుతున్నదో, ఈ 30 రోజులుగా ఈ హౌస్‌లో ఏమి జరుగుతున్నదో మీకు తెలుసు. మీరు చూస్తూనే ఉన్నారు. ఎజెండా పేరుతో అసలు ఎజెండా ప్రక్కకు పెట్టి రకరకాలుగా ..

(అంతరాయం )

అధ్యక్షా, ఇక్కడ ఈ రోజు ఖచ్చితంగా మీరు ఇంకొక రకమైన ఎజెండా ఏది పెట్టినా ఇమీడియట్‌గా క్వశ్చన్ అవర్ తర్వాత ఖచ్చితంగా ఈ అంశం రాదు. రాకుండా వారు చేస్తారు. వాళ్ల యాటిట్యూడ్ అది.  ఇప్పుడే ఆ విషయం మీరు చూశారు.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, ............ ( అంతరాయం )

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: మేము ఎంతో డిగ్నిఫైడ్‌గా ఉన్నా  మీరు మాకు మైక్ ఇవ్వలేదు.  వారు పెద్దాయన బ్రతికుంటే , ఎన్‌టి ఆర్ బ్రతికుంటే మా పార్టీని రద్దు చేసేవారని అన్నారు.  వాళ్ల పార్టీ కాంగ్రెసు పుట్టిన రోజునే వాళ్ల మహాత్మా గాంధీ ఈ పార్టీని అబాలిష్ చేయాలని చెప్పారు.  కాంగ్రెసు పార్టీని అబాలిష్ చేయాలిని చెప్పారు.  కానీ వారు మహాత్మా గాంధీ పేరు పెట్టుకుని, ఆయన బొమ్మను పెట్టుకుని ' చెట్టు పేరు చెప్పుకుని కాయలు అమ్ముకుంటున్న పనిగా ' వారు చేస్తున్నారు. ( అంతరాయం ) మేము దాని గురించి రిక్వెస్టు చేస్తున్నాం . It is related to you also. మీరు ఆలోచన చేయాలి.  మాకు సంబంధించినంతవరకూ ప్రధాన ప్రతి పక్షమైన మాకు ఈ నాడు ఒకటే ఒక 304 వచ్చింది.

MR.SPEAKER: Where is the deviation now? Let us go with the agenda. We will take up the Question hour now. You have made your point. Before you go further,. one minute. You cannot talk like this. ఈ రోజు ఎజెండా లిస్ట్ అయింది. మీరు స్టేట్‌మెంట్ చేయించండి అన్నారు. స్టేట్‌మెంట్ చేయించడం జరిగింది. Every issue is coming as per the agenda. If any other issue has been taken up in the House, it is only as per the request of the Members. పొద్దున్న కూర్చున్నప్పటి నుంచి నేను చెబుతున్నాను. ఈ రోజు అజెండాలో లిస్ట్ అయి

వుంది. You wanted your Adjournment Motions to be converted into 304. Your Adjournment Motions have been converted into 304s. The House has to run as per rules and regulations. ఈ అంశం ఇప్పుడు తీసుకుంటాము. ఈ అంశం అయిన తర్వాత I said, " We will go as per the agenda" . మీరు అడిగిన అన్ని అంశాలూ ఉన్నాయి. నేను ఉదయం నుంచి చెబుతూనే ఉన్నాను. ఆల్‌మోస్ట్ ఒక గంట అయిపోయింది. We will take up the Question Hour. క్వశ్చన్ అవర్ రానీయండి. ప్రశ్నోత్తరాల తర్వాత, 304s are listed. It is so clear in the agenda. ఎజెండా స్టార్టు కాలేదు. ఇప్పటికే ఒక గంట అయింది. అప్పుడు టేకప్ చేస్తారు. Why should we lose one hour? Let us get on to the Question hour. You have made your point Devender Goud Garu. Now, I am going on to the Question Hour. Nothing more on this. Now on, question hour.

(అంతరాయం)

MR.SPEAKER: We will take up the Statement as per your request. But it has to go as per the business listed. Yes we have not even started. We could have finished the question hour by now. Let us get on to the question hour. I take up the question hour and after that, Statement.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, చాలా ముఖ్యమైన క్వశ్చన్సు ఉన్నాయి. రైతులకు సంబంధించినటువంటివి, అనాధలకు సంబంధించినటువంటివి ఉన్నాయి. 304లు కూడా ఉన్నాయి. అగ్రికల్చర్ టెక్నాలజీ మిషను గురించిగాని, లేకపోతే irregularities in irrigation projects గురించి ఈ రోజు డిమాండ్సు మీద చర్చ, రాష్ట్ర సంక్షేమానికి సంబంధించిన చర్చ, ప్రారంభమైనదానికి రిప్లయి రావలసిన అవసరం ఉంది. ఇంతకు ముందు వృత్తిపని వారికి సంబంధించి కూడా చర్చించాలని ఇవన్నీ ఎజెండాలో పెట్టాము. ఇప్పటికే ఒక గంట టైము వేస్టు అయింది. మాకు వచ్చిన ఇన్‌ఫర్మేషను ఏమిటంటే, ఈ రోజు వారి పార్టీ కార్యక్రమం ఉంది. ఈ బిజినెస్‌లో డిబేట్‌లో పాల్గొనడానికి వారికి ఇష్టం లేదు. ఏదో విధంగా సస్పెండు కావాలి. వాళ్ల పేర్లు పేపర్లలో కెక్కాలి. ఈ సభ జరగకుండా వాళ్లు పార్టీ ప్రోగ్రాముకు పోవాలని స్పష్టంగా కనిపిస్తున్నది. ఇది ధర్మం కాదు, న్యాయం కాదు. కావాలంటే, కొంతమంది పోవచ్చు, కొంతమంది ఉండవచ్చు. Government with all its responsibility మీకు, వారికి కూడా రిక్వెస్టు చేస్తున్నాము. చాలా అంశాలున్నాయి. ఈ అంశాలన్నీ డిస్‌కషను చేయడానికి మీరు టైము ఫిక్సు చేయండి. ఈ రోజు క్వశ్చనవరు కావాలి. ఈ పరిస్థితులు చూస్తూ వుంటే వారు ఎందుకు స్టాల్ చేస్తున్నారో . క్వశ్చనవరు అయిన తర్వాత ఇది తీసుకోవాలి, అది తీసుకోవాలి, ఇప్పుడే తీసుకోవాలని వారెందుకు డిక్టేట్ చేస్తున్నారో. ఈ పద్ధతి కరెక్టు కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇప్పుడు దేవేందర్ గౌడ్ గారు మాట్లాడేరు. మళ్లీ అటువైపు నుంచి మాట్లాడేరు. సభలో జరుగుతున్న వాటికి సంబంధించి ....

(అంతరాయం)

అరుపులు వద్దు. ఇప్పుడున్న పరిస్థితులలో ఇప్పటికే ఒక గంట అయిపోయింది. ఆల్‌రెడీ, సభ వాయిదా అవగానే ప్రతిపక్ష నాయకులతో మేము మాట్లాడేము. ఎందుకంటే, అనేక రకాల ఇబ్బందులు ఉన్నాయి. చేతివృత్తుల వారికి సంబంధించిన వైపు నుంచి, టెండర్సు నుంచి ఇతరత్రా సమస్య లున్నాయి. దీనితో కూడా ఫార్మల్ గా, దయచేసి, వాటిని ఈ రోజు పూర్తి చేయడానికి మీరు టైము ఇవ్వండి. బిఎసిలో లేదా ఇక్కడ నుంచి ఒక గంట తర్వాత, చేతివృత్తుల డిబేటు, టెండర్సు గురించి కూడా చేయండి. క్వశ్చనవరు సాధ్యమైనంత త్వరలో పూర్తి చేస్తే బాగుంటుంది. వారు వచ్చిన దగ్గర నుంచి కావాలని, చర్చ జరగకుండా చేస్తున్నారు. ఇది సభకు, మనకు గౌరవప్రదంగా ఉండదని మా అభిప్రాయం. కన్‌క్లూజన్ ఏమిటంటే చేతి వృత్తుల కోసం ముందు ఇవ్వండి. తర్వాత క్వశ్చనవరు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేద్దాము. తర్వాత మిగిలిన టెండర్సు పూర్తి చేసుకుంటే సరిపోతుంది.

ఉ.9.30

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, నేను మొదలే నా అభిప్రాయం వ్యక్తం చేశాను. మీరు ఇక్కడ నుండి డైరక్టుగా రూలింగ్ ఇచ్చినా కూడా అభ్యంతరం లేదు ఎందుకంటే విశేష అధికారాలు ఉన్నాయి, ఎట్లా సభ అడపాలనే ఆలోచించండి. మొత్తం మీద క్వొశ్చన్ అవర్ వీలైనంతతొందరగా పూర్తి చేసి చేతి వృత్తుల సమస్య చర్చ అయిన తరువాత టెండర్సుకు సంబంధించిన అంశం తీసుకుంటే సబబుగా వుంటుంది. మీరు నిర్ణయం తీసుకుంటే, అవసరం అనుకుంటే ఫ్లోర్ లీడర్సు మీటింగ్ పిల్చి కూడా దాంట్లో నిర్ణయం తీసుకోవచ్చు, సభనుఆర్డర్లో పెట్టమని కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: క్వొశ్చన్ అవర్ మొదలు

శ్రీ వై. రామకృష్ణుడు (తుని): అధ్యక్షా, మా డిప్యూటి లీడర్ కూడా చాలా సుస్పష్టంగా చెప్పడం జరిగింది. టెండర్స్ ఇస్యూ అయితే మేము అడుగుతున్నాము. అయినప్పటికి కూడా లిస్టు చేసి కూడ ఇంచుమించు వారం రోజులైనది. ఇప్పటికి డిస్కషన్ రాలేదండీ, ముందు లిస్టు చేసినవి ఉన్నాయి ఆర్టిజాన్సు అది కూడా రాలేదు. అందుచేత బిఎసిలో అడిగినప్పటికి ఇక్కడ డిస్కషన్ రావడం లేదు. అందుచేత మేము వర్రీగా ఉన్నాము. టెండర్సు క్వొశ్చన్ అవర్ అవగానే తీసుకోండి చాలా బాగుంటుంది ఈ రోజు ఎజండా చూడండి, ఏజండాలో ఏమి వున్నది. ఒక షార్టు నోటీస్ క్వొశ్చన్ మీ రూలింగ్ పార్టీది, ఇంకొక షార్టు నోటీస్ క్వొశ్చన్ టిఆర్ఎస్ వుంది.

మిస్టర్ స్పీకర్: ప్రొసీ జిర్ ప్రకారం వుందా? లేదా? చెప్పండి, అది ప్రొసీజర్ ప్రకారం వుందా లేదా?

శ్రీ వై. రామకృష్ణుడు: 304 రూలింగ్ పార్టీది వున్నది. నిన్న స్టేట్మెంటు ఇవ్వవలసి వుండే, స్టేట్మెంటు ఇవ్వకుండా వెళ్లిపోయారు. మళ్లీ ఇవ్వాళ స్టేట్మెంటు ఇప్పిస్తాము అంటున్నారు. మాయొక్క టెండర్సు ముందు 4 రూలింగ్ పార్టీకి సంబంధించినవి ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్: స్టేట్మెంటు కూడా మీరు అడిగిందే.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మిగితా ప్రతిపక్షాలకు సంబంధించిన ఇస్యూస్ కూడా రావడం లేదు.

MR. SPEAKER: I am sorry. You are trying to mislead.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, తమరు ఎంజడా చూడమంటున్నారు. ఈ రోజు ఎజండా చూద్దాము, ఆర్టిజాన్సు ఒకటి తప్ప, ఆర్టిజాన్సు ఎప్పటి నుంచో వస్తుంది. అది డిస్కషన్ రాలేదు. మిగతా అన్ని కూడా రూలింగ్ పార్టీకి సంబంధించిన ఎజండా తప్ప వేరే వాళ్ల ఎజండా లేదు.

MR. SPEAKER: What is that? You are trying to mislead the House. I am sorry. This is bad. You are trying to mislead the House. You have to listen when the Chair says. The question-hour is based on the proportional representation.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, సిపిఎం (ఐ) సిపిఐ, ఎంఎంఐ, బిజెపి, తెలుగుదేశం, ఎవరికి రాలేదు.

మిస్టర్ స్పీకర్: పొరపాటుగా చెబుతున్నారా? ఎవ్విరిడే ఎజండా ఇలా వస్తాయండి. ఈ రోజు క్వొశ్చన్ అవర్ చూడండి 304s are posted on party-wise representation and they are allocated. దాంట్లో ఏదన్నా డివియేషన్ ఉందా ? లేదు. As per the request it is there. The Demands which are scheduled have to be taken up . They are in the agenda. దాంట్లో ఏదన్నా డివియేషన్ వుందా? లేదా? Has it ever been done? Is it possible? I am sorry. It is not possible. The agenda is as per proportional representation. This has been going on for years. How can an appeal be made? ఏది అయితే ఏజండాలో ఇన్‌క్లూడ్ చేస్తాము They will be given adequate time. This is the practice which has been going on for years. I need not enlighten you about this.ప్రతిరోజు ఎజండాలో అన్ని రాజకీయ పార్టీలకు అంశాలు పెడతారా? ఎప్పుడన్నా ప్రతి వాడిది ఒక్క అంశాన్ని ఇక్కడ పెట్టండి అంటే ఎట్లా అవుతుంది? ప్రతి పార్టీకి వాళ్ల ప్రొపోజుఫీనేట్ రిప్రజంటేషన్ ప్రకారంగా ఇస్తాము, ఆ తరువాత షార్టు డిస్‌కషన్ అనేది సభా ప్రొప్రోషనేట్ ప్రకారం ఇన్‌క్లూడ్ చేయము.

శ్రీ వై. రామకృష్ణుడు: మీరు ఎజండా చూడమన్నారు, నేను ఎజండా చూశాను. I am not finding fault with anyone.

MR. SPEAKER: Is there anything wrong in the agenda?

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఎజండాలో ఉన్న అంశాలు మీరు చూశారు. అధ్యక్షా, మాకు ఇవాళ లాస్టు డే రేపు అప్రొప్రియేషన్, ఎల్లొండి 31 ఫ్రి డే, చాలా మంది వాళ్లు ఇష్యూస్ చెప్పుకుంటారు. I am not using any unparliamentary or undignified words.

MR. SPEAKER: I am sorry. The information is misleading.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మాకు ప్రతిపక్షాలకు ఎందుకు రాలేదు?

MR. SPEAKER: It is already 9.30 A.M. What did I say?ఎడ్జెర్నమెంటు మోషన్ ఇచ్చారు. ఎడ్జెర్నమెంటు మోషన్ నేను చదివి వినిపించాను. డిస్‌ఎలౌ చేస్తూ స్పష్టంగా చెప్పాను. ఈ రోజు ఎజండాలో వున్నది. కొశ్చన్ అవర్ తరువాత మీరు అడిగిన స్టేట్‌మెంటు ఇప్పించిన తరువాత The Adjournment Motion is clear. It is an item which is there in the agenda. క్వొశ్చన్ అవర్ తరువాత 304 టేకప్ చేద్దాము. We will take up 304 and this is what I have said. We have lost one hour. We have come back to the same point. ప్రశ్నోత్తరాలు పూర్తి కానియండి This has not been disputed at all. Let us get on to the question-hour. ఇంకా సమయం వద్దు అండీ , మీరుఅడిగారు కదా ప్రశ్నోత్తరాలు పూర్తి చేద్దాము. I am sorry. I think I have enlightened you enough. You are kind enough to enlighten the House. I thank you for bringing the matter. Let us not go further. Let us not waste the time any further. I am trying to finish the Question-Hour. Let me finish the Question-Hour please.

(అంతరాయం)

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:అధ్యక్షా, ఈ రోజు తల్లి ప్రేమకు, తండ్రి ప్రేమకు నోచుకోక ఆఖరికి హౌస్‌లో ప్రతిపక్షం యొక్క ప్రేమ కూడా నోచుకోకుండా అనాథలుగా మిగిలి పోతున్నారు. అనాథ బాలల గురించి ఒకసారి ఘోష వినండి మానవతా దృక్పధంతో

చూడాలి. ఈ రోజు రాష్ట్రంలో ఎంతోమంది అనాథలు వున్నారు. అనాథబాలల గురించి ఒకసారి ఆలోచించాలి. ప్రతిపక్షాలకు విన్నవించుకుంటున్నాను. ఈ రోజు వాళ్ల పార్టీ వ్యవస్థాపక దినం, వాళ్ల దగ్గర చేసుకోవాలి . ఇక్కడ హౌస్‌లో కాదు. మీ నుంచి వారికి రెండు చేతులు ఎత్తి అనాథబాలల తరుపున వారికి దణ్ణాలు పెడుతున్నాను. 5 నిముషాలు కూర్చోండి, క్వొశ్చన్ అవర్ పూర్తి చేద్దాము. తరువాత ఏది కావాలంటే అది డికస్ చేద్దాము. మీరు చెప్పిన తరువాత కూడా వారు వినకపోతే ఏమి చేద్దాము, విజన్ 2020 అంటూ టోటల్‌గా 420 చేశారు, వాళ్లు ఇవాళ ఏమిటి మాట్లాడేది.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను ఇంతకు ముందే చెప్పాను, అపీలు చేసిన తరువాత నేను తమరిని రిక్వెస్టు చేసేది ఏమంటే సర్, ఇప్పటికి చాలా సమస్యలు పెండింగ్ ఉన్నాయి. ఈ రోజు కూడా ఆ రకంగా కాకుండ ఉండడానికి తమరితో అపీలు చేస్తున్నాను. మీరు కూడా క్వొశ్చన్ అవర్ తరువాత చేతివృత్తులకు సంబంధించిన తీసుకుంటున్నాము అన్నారు. ఆ తరువాత 304 తీసుకుంటామంటున్నారు.

మిస్టర్ స్పీకర్: స్టేట్‌మెంటు తరువాత

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇక్కడ నా సబ్‌మిషన్ ఏమంటే ప్రధాన ప్రతిపక్షం కూడా కొద్దిగా ఆలోచించి వాళ్లు 304 రెండవదిగా వుంది కాబట్టి ఈ రోజు రాకుండా పోతుందని అప్రహెన్షన్‌లో వున్నది. మీ డిస్‌క్రిషన్ ఉపయోగించి దానిని ముందు పెట్టండి అది ఆలోచించండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఈ రోజు ఈవినింగ్ సెషన్ అంటే వద్దు అంటారు. మళ్లీ మాదే మొదలు పెట్టాలి అంటారు.

(అంతరాయం)

ఉ.9.40

MR. SPEAKER: We will finish the Question-Hour. Janardhan Reddy garu, you have made your point. You leave it to me. Let me complete the Question-Hour first.

(Interruptions)

You cannot dictate to me like that. Take your seats. What is that? You cannot dictate like that. I am sorry to say. You have crossed all the limits of Parliamentary decency. This cannot be tolerated. You cannot dictate to the Chair. Mr. Janardhan Reddy, you have crossed all limits of Parliamentary decency. It is unfortunate that your behaviour is like that. You cannot dictate to the Chair. You can only request. Take your seats. You have to take your seats. (Telugu) For everything you respond with this kind of attitude and with this kind of behaviour. This is unfair. It cannot be taken like that. You cannot dictate terms like that. You have crossed all limits of Parliamentary decency. I am very, very sorry to say. If there is a request you come to my Chambers.

(The Hon'ble Members of TDP were still standing in their seats.)

I am sorry to say. I will not allow. Mr. Janardhan Reddy, I am very clear once again. You have crossed all limits of Parliamentary decency. I am sorry to say. You will not be permitted to talk like that. You cannot dictate to the Chair and try to take mike. I will send a book on Parliamentary decency and behaviour. You have crossed all limits of Parliamentary decency. This is a request which is coming. (Telugu) I need to consult the people. (Telugu) How can you dictate to the Chair? This is not done. I am sorry. You have crossed all limits. I am sorry. You take your seats now. You take your seats.

(Interruptions)

I will not permit anything. What is this? I am sorry. You have to know how to manage the time. I need not teach you. ఏంటండీ ఇది? ఉదయం ఎనిమిదిన్నర నుంచి చూస్తున్నాను. సభ స్టార్ట్ కాకముందే ఈ విధంగా చేయడమేమిటి? Go and take your seats.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఈ రోజు చాలా దురదృష్టకరమైన రోజు. నిన్న కాని ఈ రోజు కాని ఉదయం నుండి ఒకానొక సభ్యుడు ఈ సభలో ప్రవర్తిస్తున్న తీరు పట్ల సభ మొత్తం సిగ్గుతో తలవంచుకోవలసి వస్తున్నది. అలాంటి సభ్యుడిని ఈ సభలో అట్టి పెట్టుకొని సభా కార్యక్రమాలు నిర్వహించడం ఏమాత్రం గౌరవప్రదం కాదు. ఆ సభ్యుడిని అన్ కండిషనల్‌గా అపాలజీ చెప్పి కూర్చోమనండి మాకు అభ్యంతరం లేదు. లేదూ.... వాదించి నా బిహేవియర్‌లో మార్పు రాదు, నా నోటికి హద్దు లేదు నా ఇష్టం వచ్చిన భాషలో మాట్లాడతానంటే..... నేను తమరిని ప్రార్థిస్తున్నాను. ఆ సభ్యుడిని నేమ్ చేయండి. అతను ఈ సభలో వుండి ఇలాగా వ్యవహారం చేయడానికి మేము అంగీకరించ లేము. దయచేసి తమరు ఆ సభ్యుడిని నేమ్ చేయాలని కోరుతున్నాను.

(తెలుగు దేశం సభ్యుల నుంచి అంతరాయం )

డా. ఎన్. జనార్ధన రెడ్డి: స్పీకర్ గారూ, నేను నాలుగు పర్యాయాలుగా ఈ శాసనసభలో సభ్యునిగా వున్నాను. ఎన్నడూ ఈ సభ గౌరవానికి భంగం కలిగించడం కాని, చైర్‌ను కించపరచే విధంగా మాట్లాడవలసిన అవసరం కాని నాకు లేదు. నేను అలా మాట్లడ లేదు. కాని ఈ రోజు ఒకటి మనవి చేస్తున్నాను. గతంలో మీతో చాలాసార్లు కలవడం జరిగింది. ఈ చర్చ తీసుకోవాలని నిన్న కూడా మేము అడిగితే మీరు 610 జి ఒ చర్చ తరువాత తీసుకుంటామన్నారు.

ప్రభుత్వం కూడా రేపు తీసుకుందామని చెప్పింది. కాని అలా తీసుకోనందువల్ల మా హృదయాలు గాయమయ్యాయి. దీనికి సమాధానం రాలేదు. మేం 304 క్రింద ఇచ్చిన అంశాన్ని చర్చకు తీసుకోవాలని ఈ రోజు మీతో మేం ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాము సర్. ఈ రోజు క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత ఇమ్మీడియట్‌గా టేకప్ చేయండి. లేదంటే సి పి ఎం పార్టీ వాళ్లు చెప్పినట్లు క్వశ్చన్ అవర్ పూర్తయిన వెంటనే మొదటి 304 క్రింద ఆర్టిజన్స్‌కు సంబంధించిన అంశం టేకప్ చేసిన తరువాత సెకండ్ 304 క్రింద ఈ అంశం టేకప్ చేయండి. మేము సభకు పూర్తిగా సహకరించడానికి సిద్ధంగా వున్నాము. మీరు మమ్మల్ని అపార్థం చేసుకుంటున్నారు. మిమ్మల్ని కించపరచే ఉద్దేశం మాకు లేదు. మీరు పొరపాటుగా అర్థం చేసుకున్నారు. దయచేసి టెండర్లకు సంబంధించిన అంశాన్ని చర్చకు చేపట్టవలసిన అవసరముందని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, తమరిని ప్రార్థిస్తున్నాను. సర్, ఒకసారి రికార్డులు పరిశీలించాలని కోరుతున్నాను. జుగుప్సాకరమైన రీతిలో వారు ఏమి మాట్లాడారు? వారు మాట్లాడిన మాటలకు నేను కోరుతున్నది ఎక్స్‌ప్లనేషన్ కాదు. అన్‌కండిషనల్‌గా స్పీకర్ గారికి క్షమాపణ చెప్పి కూర్చుంటే మీ గౌరవం పెరుగుతుంది. సభ గౌరవం పెరుగుతుంది. వారి పార్టీ గౌరవం పెరుగుతుంది. అందరి గౌరవమూ పెరుగుతుంది. అంతే కాని మరల సమర్థించే ప్రయత్నం చేయవద్దని కోరుతున్నాను. అధ్యక్షా, నిన్నటి రోజున మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభ స్పీకర్ కె. ఆర్. సురేష్ రెడ్డి గారు అధికార పక్షానికి కొమ్ము కాస్తున్నారని

తెలుగుదేశం పార్టీ శాసనసభా పక్షం ఆరోపించింది. అధ్యక్షా, బయట ఆరోపణలు చేసి లోపలికి వచ్చి గంటా 15 నిమిషాలు సభా కార్యక్రమాలు వ్యర్థం చేశారు. వారి ప్రవర్తన వల్ల ఇలాగా సభా కాలం వృథా అయ్యింది. ఉదయం వచ్చిన దగ్గర్నుంచి చూసుకుంటే కార్యక్రమాలు సవ్యంగా జరగకుండా వారు అడ్డుపడుతున్నారు. మేము పాలకపక్షం కాబట్టి మాపై ఆగ్రహం వుంటుంది కాబట్టిమమ్మల్ని దూషిస్తే ఫరవా లేదు. కాని సభా పతికి ఇవ్వవలసిన గౌరవాన్ని ఇవ్వవలసిన బాధ్యత సభలో ప్రతి సభ్యుడికీ వుంటుంది. సభాపతి గౌరవానికి, మర్యాదకు భంగం కలిగిస్తూ ఇష్టం వచ్చిన భాషలో మాట్లాడితే ఎలా అధ్యక్షా? కాబట్టి సభాపతికి ప్రతి ఒకరూ గౌరవం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, రేపు, ఎల్లుండి కూడా సభ వుంది. తొందర పడకుండా సహనంతో, సంయమనంతో ఓపిక పట్టవలసిన అవసరముంది. వారు ఉదయం నుండి కూడా ఆ విధంగా మాట్లాడుతున్నారు. నిన్న కూడా తమరి స్థానంలో ప్యానల్ స్పీకర్ శ్రీ సి. నర్సిరెడ్డి గారు కూర్చున్నప్పుడు ఏరకమైన పదజాలం వాడారు? ఈ విధమైన ప్రవర్తన మాకు కాని, వాళ్లకు కాని మంచిది కాదు. సభలో జరుగుతున్న ఇలాంటివి చూసి సభ్య ప్రపంచం సిగ్గుతో తలవంచుకుంటుంది. దయచేసి వాదాన్ని మరల పెంచకుండా సారీ..... విత్‌డ్రా చేసుకుంటున్నానని చెప్పాలి. అలా చెప్పని పక్షంలో వారిని సభలో అలౌ చేసి కార్యక్రమాలు కొనసాగించడానికి మేము సిద్ధంగా లేము. కాబట్టి ఈ రెండింటిలో ఏదో ఒకటి తేల్చి చెప్పండి.

మిస్టర్ స్పీకర్: జనార్థన రెడ్డి గారూ, మీరు ఫోర్త్ టర్మ్ శాసనసభ్యునిగా వున్నానని ఇప్పుడే మీరు చెప్పారు. మీకు పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌కు సంబంధించిన విషయాల్లో కాని, పార్లమెంటరీ వ్యవహారాల్లో కాని చాలా అనుభవముందని చెప్పారు. While accepting your seniority we also expect that some kind of behavioral change has to come in you. The reason being that this is not the first incident.

(Interruptions)

I am going on record. Last time when it came నేను అప్పుడు కూడా చెప్పడం జరిగింది. అప్పుడప్పుడు పొరపాట్లు ఎవరికైనా జరుగుతాయి. Nobody is above the rules. When an incident happens opportunity is given to rectify. Similarly opportunity is given to you even now. As pointed out you are repeatedly pointing out the Chair in a very undignified way and in a behaviour, which is not well taken as a practice in the House. I would appreciate if you stand and express your regrets. Before you get up I want to say one thing. I also read out this earlier. These are the rulings from the Chair. This is from 1995-98 when Mr. Yanamala Ramakrishnudu was in the Chair. వారి అబ్జర్వేషన్స్ అన్నీ కూడా రూలింగ్ రూపంగా ఇవ్వడం జరిగింది. One of the rulings given is based on a matter I rule that in future no Member should venture to raise any matter whatsoever relating to the Office of the Speaker on the Floor of the House or outside the House. Now, the ruling which has been given from the Chair means that it is binding on the entire House. That is what I mean. అందువల్ల సభ్యులందరిపైన బైండింగ్ వుంటుంది. I once again say that if you want to express your regrets I leave it to you.

డా. ఎన్.జనార్థన రెడ్డి: అధ్యక్షా, నేను మీ గురించి ఒక మాట కూడా అనలేదు. ఒకవేళ అట్లా భావిస్తే నేను నా విచారాన్ని తెలియజేస్తున్నాను. కాని మాకు ఇది చాలా ఇంపార్టెంట్ సార్. టెండర్ల విషయంలో అవినీతి కుంభకోణం జరిగింది.

మిస్టర్ స్పీకర్: జనార్థన రెడ్డి గారు ఈ రోజు అజెండాలో వున్న అంశాలలో ఒకటి పక్కన పెట్టి ఇది టేకప్ చేయాలని మీరు రిక్వెస్ట్ చేస్తున్నారు. కాని మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను డిస్ అలౌ చేశాను. ఐ యామ్ సారీ టు సే......ouse

ఉ 9.50

MR. SPEAKER: One more issue. If the matter is important to you, I am not disputing. When the matter is important to you and when I am saying that it goes as per the agenda, you want to take it up beyond the agenda. Your adjournment motion is disallowed. I am sorry. I cannot say more. If you

want to take up your 304, it is a request. కాని మీరు ఇప్పుడే చెప్పండని అడుగుతున్నారు. This is a 304, which is listed. Somebody has to forego his 304 to give you the chance. Let us continue with Question Hour. While the Question Hour is taking place, I will also have an opportunity to speak to them. Let the Question Hour continue now. The member has expressed his regrets.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైన జనార్ధన్‌రెడ్డిగారిని అర్థించి,ప్రార్థించి, వారికి మొక్కుకుని మీరు అపాలజీ చెప్పండని అడిగే దుస్థితిలో నేను లేను. వారి ఎక్స్‌ప్లనేషన్‌తో నిమిత్తం లేదు, మేము వినడానికి తయారుగా లేము . సభలో చాలా చాలా జరిగింది, అందరూ చూస్తున్నారు, బయట ప్రజానీకమంతా చూస్తున్నారు . ఎవరు ఎలా మాట్లాడుతున్నారు, ఎవరు ఏవిధంగా బిహేవ్ చేస్తున్నారనే విషయం గమనిస్తున్నారు. దీనిపై చర్చ అవసరం లేదు . ఒక్కటే కోరుతున్నాను, దయచేసి మీకు ఈ రెండు రోజులు సభను గౌరవప్రదంగా నడుపుకోవాలనే అభిలాష వుంటే, without further explanation, లేచి ఒక మాట "I am sorry for what has happened" నేను దాన్ని విత్‌డ్రా చేసుకుంటున్నానని చెప్పండి. అది చెప్పకుండా ఏ రకమైన ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వడానికి వారు ప్రయత్నం చేసినా మేము అంగీకరించడానికి తయారుగా లేము. అధ్యక్షా, మీరు పర్మిషన్ ఇవ్వండి, నేను మోషన్ మూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాను . I request you to name the member and permit me to move the motion.

SRI Y.RAMAKRISHNUDU: Sir....

MR.SPEAKER: After Janardhan Reddy Garu, I will give you opportunity. Let him first express his regrets. What is your point?

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, Legislative Affairs Minister గారి వాదన ఎలా వుందంటే, జనార్ధన్‌రెడ్డిగారు ఇక్కడ కూర్చోవడానికి వీలు లేదు, టెండర్స్ సబ్జెక్ట్ చర్చకు రావడానికి వీలు లేదనే విధంగా మాట్లాడుతున్నారు. ఎందుకంటే జనార్ధన్‌రెడ్డిగారు ..............

(ఈ దశలో అధికార పార్టీకి చెందిన సభ్యులు శ్రీ వి. వసంత కుమార్ లేచి అంతరాయం కలిగించారు)

What is this? Is it a nice behaviour on the Floor of the House? I am trying to draw the attention of the House. చెప్పండి మీవాళ్లకు . జనార్ధన్‌రెడ్డిగారు ఛైర్‌ను ఉద్దేశించి అనరాని మాటలు అన్నారని రోశయ్యగారు లేవదీశారు. దానికి మీరు కూడా కోప్పడ్డారు. అప్పుడు జనార్ధన్‌రెడ్డిగారు లేచి రిగ్రెట్స్ చెప్పారు, మీరు కూడా ఎనౌన్స్ చేశారు, Yes, the member has expressed his regrets అని మీరు కూడా ఎనౌన్స్ చేశారు. అంతా అయిన తర్వాత మళ్లీ రోశయ్యగారు లేచి అదే ఇష్యూను rake up చేస్తున్నారు. What right has he got? మెంబర్ రిగ్రెట్స్ చెప్పారని ఒకసారి ఛైర్ చెప్పిన తర్వాత దాన్ని మళ్లీ లేవనెత్తడానికి రోశయ్యగారికి ఏమి అధికారం వుంది? దాన్ని మళ్లీ ఎందుకు ఇష్యూ చేయాలి? దాన్ని మళ్లీ ఇష్యూ చేస్తున్నారంటే టెండర్స్ వ్యవహారం చర్చకు రాకుండా డైవర్ట్ చేయాలనే ఆలోచన తప్ప మరొకటి కాదని అర్థం అవుతోంది. He has no right. Is he directing the Chair?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను ఎప్పుడూ కూడా సభాపతిని డిక్టేట్ చేయడానికి, డైరెక్ట్ చేయడానికి, తప్పు పట్టడానికి నేర్చుకున్న వాణ్ణి కాదు. నేను ఒకటే కోరుతున్నాను, అన్‌కండిషనల్‌గా వారు అపాలజీ చెప్పాలని ఈ సభ తరపున రిక్వెస్ట్ చేస్తున్నాను. వారి ఎక్స్‌ప్లనేషన్‌తో మాకు అక్కర్లేదని చెప్పాను.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ వై. రామకృష్ణుడు మైకు లేకుండా మాట్లాడుతూ – ఆవిధంగా చెప్పడానికి మీరెవరు? అని అన్నారు)

నేను ఎవరినా? రామకృష్ణుడుగారు చెప్పినట్లుగానే సభ నడుస్తోందని అనుకుంటున్నారా? చాలా కాలం స్పీకర్‌గా, శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రిగా పని చేశారు. ఇంత చేసి, ఇంత అనుభవం వున్నా, నీవెవరని అంటే అర్థం వుందా? మీరు డిక్టేట్ చేశారేమో గాని నేను చేయలేదు. వారి ఎక్స్‌ప్లనేషన్ వినడానికి మేము సిద్ధంగా లేమని ఒకవైపు నుంచి మేము స్పష్టంగా చెబుతున్నాం, ఇది మా ప్రార్థన మీకు. ఆయన అన్‌కండిషనల్‌గా వన్ వర్డ్‌లో , I am sorry, నేను విత్‌డ్రా చేసుకుంటున్నానని ఒక మాట చెబితే మాకు అభ్యంతరం లేదు. ఒకవేళ రామకృష్ణుడిగారి ప్రక్కన కూర్చున్నందున ఒత్తిడికి గురై ఇబ్బందిగా ఉందేమో మాకు తెలియదు గాని , జనార్ధన్‌రెడ్డిగారు అక్కడ కూర్చుంటే మాకిబ్బంది లేదు. కాని సాంప్రదాయాలను ప్రక్కకునెట్టి అడ్డగోలుగా రావడానికి వీలు లేదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నోరు మీద కంట్రోల్ ఉండాలి. నోరు మీద కంట్రోల్ లేకుండా అడ్డగోలుగా మాట్లాడి సభను కించపరిచి, రాష్ట్ర ప్రతిష్టను భంగపరచి నడుపుకోవడానికి వీలు లేదన్నది మా స్ట్రాంగ్ స్టాండ్, దాంట్లో మార్పు లేదు. ఆలోచించమని కోరుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

MR. SPEAKER: Please take your seats. The issue is very clear. The issue before the House is, జనార్ధన్ రెడ్డిగారు విషయాలు చెబుతూ.. whether he has expressed his regrets or not is the issue. He has expressed his regrets. అప్పుడు అల్లరి అవుతోంది, వారు ఏమి చెప్పారో నేను వినిపిస్తాను మీకు . I am trying to say what he has said. If he has not expressed his regrets, he will be given an opportunity to express his regrets. That is what I said. He has expressed his regrets. That is why I am setting the record straight. I am only trying to say what he has said. When he expressed his regrets, it was probably not heard in the din. I am setting the record straight. జనార్ధన్‌రెడ్డిగారు లేచి, he has expressed his regrets.

(ఈదశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ వై. రామకృష్ణుడు మైకు లేకుండా గౌరవ సభాపతితో ఏదో చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. )

Ramakrishnudu Garu, when the Chair is trying to set the record straight, you cannot get into arguments like this. The Chair is trying to set the record straight, so that we do not lose any more time on this. జనార్ధన్‌రెడ్డిగారు లేచి రిగ్రెట్స్ తెలిపారు. He has gone on record and expressed his regrets. Now we will leave the issue here. The Chair has accepted the regrets expressed by him. Now we will get on to the Question Hour. (To Dr.N.Janardhan Reddy) I have accepted your regrets. Do you want to express your regrets once again?

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి : సార్, వాళ్లు నా నడక గురించి, నా లావు గురించి ఎన్ని రకాలుగా మాట్లాడినా రోశయ్యగారిని క్షమాపణ చెప్పాలని కోరను. నేను రోశయ్యగారిని రిక్వెస్ట్ చేసేదేమంటే, టెండర్ల వ్యవహారం ఏదైతే ఉందో అది ఏదో ఒక విధంగా చర్చకు వచ్చే మార్గం చూడమని కోరుతున్నాం . ఎందుకు సార్ కాలయాపన?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, జనార్ధన్ రెడ్డిగారి సూచనను ప్రభుత్వం ఆమోదిస్తోంది. మేము చర్చకు సిద్ధంగా ఉన్నాం . తమరు వరుస క్రమంలో కార్యక్రమాలు సాగించండి, చర్చకు అవకాశం కల్పించండి. , మేము సిద్ధంగా ఉన్నాం, మా సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాం .

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, మేము ఎంత పర్టిక్యులర్‌గా అడిగినప్పటికీ కూడా శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రిగారు మళ్లీ లేచి వరుస క్రమంలో తీసుకోండని మీకు చెబుతున్నారు. What does it mean? సిపిఎం కి చెందిన నోముల నర్సింహయ్యగారు కూడా చెప్పారు. టెండర్స్ వ్యవహారం తీసుకోండి, స్టేటుమెంటు ఇవ్వండి . మేము ఎంత క్లియర్‌గా చెబుతున్నా రోశయ్యగారు లేచి వరుస క్రమంలో తీసుకోమని చెప్పడం సబబు కాదని మనవి చేస్తున్నాం .
ఉ.10.00

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నిజంగా మార్పు చేసే అధికారాన్ని నేను గుత్తకు తీసుకోదలచుకోలేదు. మీరు సభ నిర్వాహకులు. ఎజెండాలో ఇలా ఉందని చెప్పారు. అది దృష్టిలో పెట్టుకుని, సభ పట్ల, సభాపతి పట్ల గౌరవంతో ఎజెండాలో ప్రకారం చేయమని అన్నాను. టైమ్ వేస్ట్ కాకుండా చేద్దామని అన్నాను. గంటా ముప్పై నిమిషాల కాలం ఖర్చు పెట్టాము. మిగిలిన టైమ్ అయినా చర్చ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

శ్రీ ఇ.ప్రతాప రెడ్డి: అధ్యక్షా...........

/అంతరాయం/

MR.SPEKAER: I will talk to them. The question here is that you want the agenda to be altered. You want to go in their chance. I have to talk to them. Otherwise also you may go and request them. It is all part of parliamentary procedure.

/తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం/

శ్రీ ఇ.ప్రతాపరెడ్డి:ఈ రోజు ఎంతోమంది అనాధలున్నారు. నేను చేయి ఎత్తి దండం పెడుతున్నాను. ఒకసారి వీళ్లను ఆదుకోమని చెబుతున్నాను. తల్లి ప్రేమ, తండ్రి ప్రేమ నోచుకోని వారు..............

/అంతరాయం/

ఈ రోజు హౌస్‌లో ప్రతిపక్షం ప్రేమను కూడా నోచుకోలేకపోయారు. హౌస్ ఆర్డర్‌లో లేకపోతే ఎలా? ఇది అనాధలకు సంబందించింది.

/అంతరాయం/

మిస్టర్ స్పీకర్:ఇది అనాధలకు సంబంధించింది.

/అంతరాయం/

శ్రీ ఇ.ప్రతాపరెడ్డి:ప్రతిపక్షం ఈ విధంగా సభను వృధా చేయడం చాలా దురదృష్టం "Whether it is a fact that the orphans are classified as not belonging to any caste as their actual caste is not known." That is the question. "Yes Sir" అని చెప్పి మంత్రిగారు చెబుతున్నారు. My second question is: "Whether it is also a fact that because of this they are deprived of the benefits in education and employment."

/తెలుగుదేశం సభ్యులు టెండర్సు అవినీతిపై చర్చ జరగాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు./

MR. SPEAKER: The House is adjourned for half-an-hour.

(The House was adjourned for half-an-hour, at 10.02 a.m.)

(టీ విరామానంతరము సభ తిరిగి  గం. 10.35 నిముషములకు సమావేశమైనది )
(  గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు  )

డా. యన్. జనార్ధన రెడ్డి ః  స్పీకర్ సర్, ఏమైంది? మీరు పిలుస్తారని అనుకున్నాము గాని పిలువలేదు.

MR. SPEAKER :  Yes.  304లు ఏవేవి వున్నాయో, ఆ సీరియల్‌లో మొదట కాంగ్రెస్ వారిది వున్నది, తరువాత రెండవది మీది వున్నది.  So, I have asked them to finish theirs first and immediately afterwards, yours will be taken up.

SRI Y. RAMAKRISHNUDU : Speaker Sir, Point of Order.

MR. SPEAKER : I will make the issue very clear Ramakrishnudu garu. 304కి సంబంధించి సీరియల్‌లో మొదట వారిది  వుంది, తరువాత మీది వుంది. సాధారణంగా మీరు వారిని రిక్వెస్ట్ చేసుకొని వుండాలి. You have not done. I have called them and told them.  They said it is very important for them.  They will finish within 30 minutes.  30 మినిట్స్ తరువాత second 304 will be taken up. మీరు అడిగారు.  I have called them.  I have told them.  But you have not requested. I have called them and they will co-operate and finish it within half-an-hour, and immediately the second 304 will be taken up.   మనం సమయం పాటిస్తే అన్నీ వస్తాయి. మీరు ఈ విధంగా ఆర్గ్యుమెంట్ చేస్తే ఏదీ కాదు. మొదటి ఇష్యూ కూడా ఇంకా రాలేదు.   ఈ రోజు ఎజెండా కూడా ఇంకా మొదలు కాలేదు.  The Agenda has not yet started.  I told them that I will close their 304 within half-an-hour.  That is the decision.  ఇదే నిర్ణయమండి.  I have asked them and they said that they would co-operate and finish within half-an-hour.  There is nothing more on this.  మీరు ఫర్‌దర్‌గా రిక్వెస్ట్ చేయాలంటే you can go and meet them personally.

శ్రీ పి. కేశవ్ ః అధ్యక్షా, గత నలభై రోజులుగా 10.30 గంటల తరువాత గాని క్వొశ్చన్ అవర్ మొదలు కాలేదు.  తొందరగా పూర్తి చేసి మా 304ని తీసుకోమని అడుగుతున్నాము.

MR. SPEAKER : Don't waste time of the House.  I have already made it very clear.

శ్రీ పి. కేశవ్ ః అధ్యక్షా, 10.30 గంటలు అయింది, డైరెక్ట్‌గా 304 తీసుకోండి.

మిస్టర్ స్పీకర్ ః  ప్రతి ఒక్కటీ మీరు చెబితే ఎలాగండీ? సీరియల్‌లో మీది లేదు.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, నలభై రోజుల సాంప్రదాయాన్ని చెప్పాము. సమస్యా వాళ్లే, చర్చా వాళ్లే, పరిష్కారం కూడా వాళ్లే సార్.

MR. SPEAKER : I have made the issue very clear. There is no ambiguity. వారు ఉదయం 8.30 గంటల నుండి ఉప ప్రశ్న కొరకు నిల్చొని వున్నారు. దేవేందర్ గౌడ్ గారూ, 304 మొదట మీది తీసుకోవాలి, వారిది సెకండ్ తీసుకోవాలని మీరు అంటున్నారు. కాని లిస్ట్‌లో మొదట కాంగ్రెస్ పార్టీ వారిది, సెకండ్ మీది వున్నది. మీరు ఈ విధంగా ఏ పార్టీ కావాలంటే ఆ పార్టీ సాధారణంగా మొదటగా వున్న వారి దగ్గరకు వెళ్లి రిక్వెస్ట్ చేస్తారు. That has not been done. You have asked me and I have gone there and told them. I have requested them. Your request was also conveyed. They told that they would finish within half-an-hour. అరగంటలో వారిది పూర్తి చేసుకుంటామని అన్నారు. ఇంకా దీనిలో ప్రాబ్లం ఏముంది?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, మా రిక్వెస్ట్ ఏమిటంటే ఈ రోజున తమకు చెప్పినట్లుగా మొదట్లో కూడా మేము ఒప్పుకున్నాము. క్వొశ్చన్ అవర్‌ని టేకప్ చేయమని అన్నాము. ఎజెండా ప్రకారం పోవాలని అధికార పార్టీ వారియొక్క విజ్ఞప్తి. దాని ప్రకారమే ఖచ్చితంగా పోవాలని వారు అంటున్నారు.
ఉ. 10.40

అధ్యక్షా, దానికి మేము కొంతవరకు కన్సీడ్ అయి, వన్ అవర్ డిస్కషన్‌లోపల చేతి వృత్తుల దాని పై కంప్లీట్ అయిన తరువాత మాది టేకప్ చేయమని రిక్వెస్ట్ చేస్తున్నాము. గత అనుభవం కూడా మనం చూస్తున్నాము. రెండు, మూడు 304లు ఎప్పుడూ తీసుకోలేదు. అది సాధ్యం కాదు. ఒకసారి డిబేట్ స్టార్ అయిన తరువాత ప్రతిఒక్కరూ మాట్లాడుతారు. అరగంటలో మేము కంప్లీట్ చేస్తామని వాళ్లు ఎట్లా అనగలుగుతారు? గవర్నమెంట్ వారి పాలసీ చెబుతున్నప్పుడు.... అవతల అన్ని పార్టీలు ఊరుకుంటాయా? అభిప్రాయాలు ఎక్స్‌ప్రెస్ చేస్తారు కదా! ఆ విధంగా ఎక్స్‌ప్రెస్ చెయ్యడం మళ్లీ జవాబు చెప్పడం ఇది సాధ్యం అవుతుందా? మేము మీ ద్వారా రోశయ్య గారిని రిక్వెస్ట్ చేస్తున్నాము ....

మిస్టర్ స్పీకర్: అది సాధ్యం కాదంటున్నారు. How is the second 304 possible? There has to be a time limit.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్, ఇది ప్రాధాన్యత గలది. మేము కూడా అధికార పార్టీని మీ ద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాము. ఇది ప్రాధాన్యత కలిగిన సబ్జెక్ట్ for various reasons హౌస్‌లో కంప్లీట్‌గా అనుకున్న ప్రకారం జరగడం లేదు. ఇది ముఖ్యమైన అంశంగా మీ ముందు పెడుతున్నాము. మా 304 ముందు తీసుకోండి. తరువాత వాళ్లది తీసుకోండి. సాయంత్రం 5 గంటల వరకు మేము ఉంటాము. 5 గంటలకు మా పార్టీ దినోత్సవం సార్. కొంత మంది రాంగ్‌గా ఇంటర్‌ప్రిట్ చేస్తున్నారు. 5 గంటల వరకు మేము ఇక్కడే ఉంటాము, అంతవరకూ కంటిన్యూగా పెట్టండి. కంప్లీట్ చేసుకుందాము.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నేను దేవేందర్ గౌడ్ గారికి మిగిలిన మిత్రులకి విజ్ఞప్తి చేస్తున్నాను. మాట పట్టింపులకు వద్దు. నేను కోరేదేమిటంటే, ఇదివరలో ఒక 304 యాక్చువల్‌గా అది కాంగ్రెస్ పార్టీది. కాంగ్రెస్ పార్టీ 304ని వాళ్లు కోరిన ప్రకారం వాళ్లకు అప్పగించి వదిలేశాము. ఇవ్వాళ మా 304 ఉంది. ఇందాక కూడా చెప్పాను. రామకృష్ణుడు గారు కూడా రిపీట్ చేశారు. ఏజెండాలో ఉన్నటువంటి ప్రకారం నడుచుకుందాము. దీనికి సమయం పెట్టండి. వారు కూడా ఆలోచించాలని కోరుతున్నాను. ఉ. 8.30కి క్వశ్చన్ అవర్ స్టార్ట్ చేసి ఉంటే, 9.30 లోపల క్వశ్చన్ అవర్ పూర్తి అయి ఉండేది. మిగతా బిజినెస్ తీసుకోడానికి వీలుండేది. నేను వాళ్లనొక్కళ్లనే అనడం లేదు. సభలో ఇవ్వాళ ఎంత సమయాన్ని వృధా చేసుకున్నామో ఒక సారి అందరూ

ఆలోచించాలని కోరుతున్నాను. ఇప్పటికైనా మాట పట్టింపులకు పోకుండా ... వాళ్లు సాయంత్రం 5 గంటల వరకు కూర్చుందామన్నారు, దానికి నేను కూడా అంగీకరిస్తున్నాను. కూర్చుందాము, విత‌వుట్ బ్రేక చర్చిద్దాము, ఒక పద్ధతిలో ఆ చర్చను కూడా అర్థవంతంగా చేసుకుందాము, టైం దేనికెంత కేటాయించాలో తమరు కేటాయించండి, ఆ రకంగా చేసుకుందాము. కొన్ని విషయాల మీద కూడా కొంత మంది గౌరవనీయ యువ శాసనసభ్యులు కూడా ఉన్నారు. టెక్నాలజీ మిషన్ మీద ఇచ్చినటువంటిది, రాష్ట్ర ప్రజలకు సంబందించిన సమస్య. మా వాళ్లకు కోపం వచ్చినా కూడా అరగంటలో పూర్తి చేద్దామని చెప్పాను. మేము అంగీకరిస్తాం అనే మాట చెప్పాను. అలాగే మిగిలిన వాటికి కూడా సమయం పెట్టుకొని, ఆ సమయానికి కట్టుబడి ఉంటే, ఎజెంటా పూర్తి చేసుకోవచ్చు. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ పి. కేశవ్ తమకు మైక్ ఇవ్వాలని ఈ సంధర్భంగా కోరారు)

మిస్టర్ స్పీకర్: ఏమిటండీ? మీ పార్టీకి మైక్ ఇవ్వలేదంటారే! దేవేందర్ గౌడ్ గారు ఇప్పుడే కదా మాట్లాడారు. ప్రతి ఒక్కదానికి మాకు మైక్, మీకు మైక్ అంటే ఎలా అండీ?

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

Do you want to convey something?

శ్రీ పి. కేశవ్: స్పీకర్ సార్, రోశయ్య గారు మాట్లాడుతూ, మా 304 ఒకటి మీకిచ్చాము అన్నారు. అది ఏ 304 మాకు తెలియదు.

MR. SPEAKER: 1st 304 related to Paritala Ravi's murder.

SRI P. KESAV: Sir, that has been converted into a short discussion. అంతే కాని వారు మాకిచ్చిందేమిటి? శాసన సభ వ్యవహారల మంత్రిగా ఉంటూ, ఈ రకంగా మిస్‌లీడ్ చెయ్యడం పద్ధతి కాదు. అది వారిచ్చినట్లయితే ఈరోజు మాకు వస్తుంది. అది మీరు షార్ట్ డిస్కషన్‌గా తమరు రెసిడ్యుయరీ పవర్స్ యూస్ చేసి కన్వర్ట్ చేశామన్నారు. Yes, it is well within your power. అయితే వారి క్లెయిమ్ తప్పు సార్. దానిని I wanted to set the records straight. ఇంకొటి గత శాసనసభలో ముప్పై రోజుల్లో ముప్పై 304లు వచ్చాయి.

మిస్టర్ట్ స్పీకర్ : అందుకే వారు చెప్పారు we never .... ఎవరికి వాళ్లు టెక్నికాలిటీస్‌తో పోతున్నాము.

శ్రీ పి. కేశవ్ : 26 మంది శాసనసభ్యులున్న రోజున 7 తెలుగుదేశం పార్టీకి వస్తే 7 కాంగ్రెస్ పార్టీకిచ్చిన సాంప్రదాయం మాకుంది సార్.

MR. SPEAKER: Now the proportion is being maintained. మీరు ఆ రికార్డ్స్ చూడండి. The proportion is being maintained.

SRI P. KESAV: I am giving you the record. 26 మంది శాసనసభ్యులున్న రోజున ఏడు 304లు తెలుగుదేశం పార్టీతో సమానంగా కాంగ్రెస్ పార్టీకి ఇచ్చాము సార్.

MR. SPEAKER: 304s proportion as per the Parties' strength is being maintained.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: హౌస్ స్పీకర్ గారి నిర్ణయం మేరకు నడుస్తదా లేక వారి దయాధర్మం మీద నడుస్తదా? మేము తెచ్చుకోగలిగాము. That is our efficiency. టైం మేనేజ్ చేసుకున్నాము ప్రతిపక్షంలో ఉండి. ఎక్కువ ప్రజా సమస్యలను మేము తీసుకురాగలిగాము. వాళ్లు తీసుకురాలేకపోయారు. వాళ్లు చెయ్యలేకపోయారు. చెయ్యలేకపోవడాన్ని చేత కాని తనంగా బయట వేసుకుంటున్నారు.

MR. SPEAKER: Kesav garu, what I am trying to tell you is, the issue is very clear. ఈ సభలో ఈక్వల్ నెంబర్ రావడానికి వీలు లేదు for the primary reason ఈ సభలో there are 10 Political Parties functioning in this House and we have to keep that in mind.

(INTERRUPTIONS FROM SRI P. KESHAV)

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: సార్, తెలుగుదేశం విప్ గారు చెప్పేది మేము పదే పదే చెబుతున్నాము. మా మిత్రుడు కేశవ్ గారు చెప్పేది మేము చెబుతున్నాము. మేము అక్కడ ఉన్నప్పుడు ఏ విధంగా టైం మేనేజ్ చేసేవాళ్లం, రెండు మూడు ఇశ్యూస్ ప్రతిరోజూ తీసుకొచ్చే వాళ్లం. ఇక్కడ వీళ్లు అయిన సమయంలో 1/4th of the time దగ్గర దగ్గర వేస్ట్ చెయ్యడం జరిగింది. రెండు రోజులు పూర్తిగా ఒక క్షణం కూడా కూర్చోకుండా వేస్ట్ చేశారు. అదే పరిస్థితిని ఈరోజు కూడా తెస్తున్నారు. దగ్గర దగ్గర ఇరవై, ఇరవై రెండు నిమిషాలు వేస్ట్ చెయ్యడం జరిగింది. మేము అపోజిషన్‌లో ఉన్నప్పుడు ఈ పద్ధతిని పాటించలేదు. ప్రతి క్షణం ప్రజా సమస్యల మీద చర్చలు చేశాము. వాళ్లను సక్రమంగా టైం వినియోగించుకోమనండి. మాకు అభ్యంతరం లేదు. ఎక్సైజ్ పై స్టేట్‌మెంట్ అన్నారు, మేము రెడీగా ఉన్నాము. 610 జి.ఒ పై టి.ఆర్.ఎస్ వాళ్లు they wanted a discussion. We are ready for anything.

శ్రీ పి. కేశవ్: సార్, కిరణ్‌కుమార్ రెడ్డి గారు చెబుతూ .....

MR. SPEAKER: Let us not get into past record.

శ్రీ పి. కేశవ్: సార్, లెజిస్లేటివ్ ప్రాక్టీసెస్ గురించి మాట్లాడుతున్నాం తప్ప, నేను వేరే డీవియేట్ కావడం లేదు. కిరణ్‌కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ, మేము టైం వేస్ట్ చేసుకున్నాము అని అన్నారు. ఆ రోజు 26 మంది సభ్యులున్నప్పుడు ఎట్టి పరిస్థితులలో కూడా ఏడు 304లు మీరు చెప్పిన ప్రపోర్షన్‌లో రావు సార్.

MR. SPEAKER: Let us not waste further time on this. Leave it now. Let me complete Question Hour. I am sorry. No more on this. Please take your seat.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

We have to complete the Question Hour.

శ్రీ ఇ. ప్రతాప్ రెడ్డి: అధ్యక్షా, మినిస్టర్ గారు సమాధానం చెబుతూ .....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

సార్, there are certain ...... అని చెబుతున్నారు. నేను అనేదేమిటంటే, ఈ రోజు వారి కులం ....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

సార్, హౌస్ ఆర్డర్‌లో లేదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తిరిగి అంతరాయం)

MR. SPEAKER: I have to go ahead with the Question Hour.

శ్రీ ఇ. ప్రతాప్ రెడ్డి: ఇది అనాధలకు సంబంధించినది. ఊరికే చెప్పి ఏమి లాభం సార్. There are so many people. దీని మీద సప్లిమెంటరీస్ వేయడానికి అడుగుతున్నాను.

ఉ 10.50

మంత్రి గారు ఏమి చెబుతున్నారంటే--

**(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం - ఇదేమి రాజ్యం - దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం అంటూ నినాదాలు)**

What is this, sir? This is not a good practice.

MR. SPEAKER: I cannot help in a situation like this. నేను చాలా క్లియర్‌గా చెప్పాను. క్వశ్చన్ అవర్ తరువాత it will be taken up. 304 కాంగ్రెస్ పార్టీ వారిచ్చినది అరగంటలో పూర్తి చేయించి తరువాత తెలుగు దేశం పార్టీ వారిది 304 తీసుకుందాము. This is the issue. స్టేట్‌మెంట్ అడిగారు. స్టేట్‌మెంట్ మొదలే కావాలన్నా సరే, తరువాత కావాలన్నా తరువాత తీసుకుందాము. I have directed the Minister. Beyond this, I cannot help any thing more.

**(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం - ఇదేమి రాజ్యం - దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం అంటూ నినాదాలు)**

(అంతరాయం)

It is a very sad day.

శ్రీ పి. కేశవ్:- వెరీ బ్యాడ్ డే సర్.

శ్రీ చాడా వెంకట రెడ్డి:- దాదాపు రెండున్నర గంటలు అయిపోయింది. ప్రశ్నావళికి సంబంధించిన సమయం కూడా అయిపోయింది. ప్రశ్నావళి మీ డిస్క్రిషన్‌లో ఉంది. మీరే ఆలోచించండి. మాకు ఉన్న అభిప్రాయం ఏమంటే ఇప్పుడు రు చేతి వృత్తులకు సంబం ధించి దాని పైన చర్చ జరిగిన తరువాత 304కు రెండిటికీ వన్ అవర్, వన్ అవర్ కేటాయించండి. 1.30 గంటలకంతా పూర్తి చేయించండి. మాకు కూడా 304 రాలేదు. మాకు కూడా బాధ ఉంది. అయతే తప్పని సరి పరిస్థితులలో ఏదో ఒక రకంగా అడ్జస్ట్‌మెంట్ కావాలి. సభను సజావుగా నడపడానికితమరు చొరవ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- క్వశ్చన్ అవర్ ప్రధానం అయింది అన్నాను. కానీ ఇప్పుడు 11 గంటలు అయింది. ఇప్పటికి క్వశ్చన్ అవర్ టైమ్ అయిపోయింది కాబట్టి చేతి వృత్తులకు సంబంధించి ప్రధానమైన సమస్య ఉంది. దాని తరువాత 304 లో రెండవది. గురించి కాంగ్రెస్ సభ్యులు తమరు కూడా ఇంతము ముందు చైర్ నుంచి ఒకటి అన్నారు. వారిని కూడా కన్విన్స్ చేయాలన్నారు. వారిని కన్విన్స్ చేసి 304 తీసుకున్న తరువాత రెండు 304 లు, ఈ డిస్కషన్ మూడు కంప్లీట్ చేయండి.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి:- డిమాండ్స్‌లో కూడా వెల్ఫేర్ డిమాండ్స్ మొదలయ్యాయి. ఈరోజు 1.30 గంటలకు అన్ని గిలిటెన్ అయిపోతాయి. అపోజిషన్ పార్టీ వారికి వెల్ఫేర్ పైనచర్చ అవసరం లేదు. ఆన్సర్ అవసరం లేదు. A small suggestion

to the chair. అపోజిషన్ ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ, ట్రైబల్ వెల్ఫేర్ పైన చర్చ మొదలయింది. వాటికి సమాధానం కావాలి అంటే బడ్జెట్ పైన అంటే 1.30 గంటలకు గిలిటెన్ అయిపోతాయి. We are ready to give a statement on electricity; we are ready to face the 304. బిజినెస్ జరగనివ్వండి. వారికి ఏమీ లేదు. వారు కేవలం గొడవ చేసి పోవాలి.

**(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం – ఇదేమి రాజ్యం – దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం అంటూ నినాదాలు)**

వారు గొడవ చేసి వారి ప్రోగ్రామ్‌కు పోవాలని వచ్చారు. వారి ఫార్మేషన్ డే. అంతకు మించి ఏమీ లేదు. That is their idea.

MR. SPEAKER: This is a bad practice. (Addressing TDLP Members) You should resume your seat when any Member is speaking. It applies to all.

{At this juncture, the Hon'ble Members belonging to Telugudesam Party resumed their seats}

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, we obey by whatever you say, provided -- మేము చెప్పింది టెండర్స్ విషయంపై చర్చ తీసుకు రండి. అది ఒక రిక్వెస్ట్. అయితే కిరణ్ కుమార్ రెడ్డి గారు వెల్ఫేర్ గురించి మాట్లాడుతున్నారు. అసలు వెల్ఫేర్ గురించి మాట్లాడే హక్కు వారికి లేదు. 2004-2005 లో 2005-2006 మధ్య వెల్ఫేర్‌కి వారు పెట్టిన బడ్జెట్ చూస్తే ఎంత శ్రద్ధ ఉన్నదో తెలుస్తుంది. వెల్ఫేర్ గురించి వీరు మాట్లాడలేరు. ఎందుచేతనంటే వీరు రెండు బడ్జెట్‌లు పెట్టారు. రెండు బడ్జెట్‌లలో కూడా వెల్ఫేర్ గురించి పెట్టలేదు. వెల్ఫేర్ గురించి వీరు చెబుతారా? ప్రయారిటీ లేదని చెప్పి వారే చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- మీ అభిప్రాయం చెప్పండి.

శ్రీ వై. రామకృష్ణుడు:- టెండర్స్ మీద డిస్కషన్ పెడితే రు.1000 కోట్లు వృధా చేస్తున్నారని మేము ప్రూవ్ చేస్తాము అన్నాము. మేము ప్రూవ్ చేస్తాము. మీరు ఆ రు.1000 కోట్లు వెల్ఫేర్‌కి ఇవ్వండి. మీకు చిత్తశుద్ధి ఉంటే. అది మీరు మాట్లాడరు. మేము మొదటే ఒప్పుకున్నాము. హౌస్ టైమ్ వృధా చేయడం మాకూ ఇష్టం లేదు. టెండర్స్ కావాలి. వారి వెల్ఫేర్ కాదు. ఇక్కడ కావలసింది ప్రజల వెల్ఫేర్ కావాలి. దానిని గురించి డిస్కస్ చేస్తున్నాము. ఆ రు.1000 కోట్లు సేవ్ చేయడానికి సూచనలు ఇస్తాము. చేతివృత్తులకు సంబంధించి తీసుకోండి. తరువాత టెండర్స్ తీసుకోండి. ఆ తరువాత వారి 304 తీసుకోండి. మాకు అభ్యంతరం లేదు. అర్ధరాత్రి వరకూ అయినా కూర్చుందాము. మాకు అభ్యంతరం లేదు.

శ్రీ కె. రోశయ్య:- ఫిబ్రవరి 15 న అసెంబ్లీ సెషన్ మొదలయింది. 25.3.2005 వరకు 28 రోజులు సభా సమావేశాలు జరిగాయి.

(అంతరాయం)

ఎంత సంస్కారవంతంగా ఉందో చూడండి. దీనిలో 163 గంటల 10 నిముషాలు ట్రాన్సాక్షన్ అయిన బిజినెస్. ఈ 163 గం. 10 నిముషాలలో 10 గం 28 నిముషాలు గందరగోళంతో సభా కాలం వృధా అయింది. ఈ రోజు కూడా లెక్కలోకి తీసుకుంటే బహుశా 12 గం 30 నిముషాలు అవుతుందనుకుంటా. నేను రామకృష్ణుడు గారికి ఒక్కటే మనవి చేస్తున్నాను. మీరు రామాయణంలో పిడకల వేట పెట్టకండి. ప్రశ్నోత్తరాల సమయం లోప్రశ్నలు కానివ్వండి. మీకు కుడా సభ పట్ల గౌరవం ఉంటే దయచేసి సహకరించండి. అజెండా ప్రకారంగా తీసుకుందాము. సాయంత్రం 5 గంటల వరకూ కూర్చుందాముఅని దేవేందర్ గౌడ్ గారు చెప్పారు. ఇవ్వాళ వారి పార్టీ ఫార్మేషన్ డే అయినా 5 గంటల వరకూ కూర్చుందాము అన్నందుకు ధన్యవాదాలు. మేము కూడా కూర్చుంటాము. మీరు కూడా 5 గంటల వరకూ కూర్చుని కంప్లీట్‌గా అజెండాలో ఉన్న బిజినెస్ ట్రాన్సాక్షన్ చేసుకుందాము. అజెండాను మార్చి మేము చెప్పినట్లుగానే నడవాలి ఇది ముందు పెట్టాలి, అది తరువాత పెట్టాలి అని మీరు కానీ, మేము కానీ

అలా డిక్టేట్ చేయడం మంచిది కాదు. దయచేసి ఈ రోజు మేము చెప్పినట్లుగానే నడవాలి ఇది ముందు తీసుకోవాలి, అది తరువాత తీసుకోవాలి అని కాదు. టేకప్ చేయడం మంచిదే. దయచేసి అజెండాను గౌరవించి అజెండా ప్రకారంగా కార్యక్రమాలు నడుపుకుందాము. ఇప్పటికైనా మనసు మార్చుకుని మాట పట్టింపులకు పోకుండా సహకరించమని కోరుతున్నాను.

శ్రీ వై.. రామకృష్ణుడు:– అధ్యక్షా,

MR. SPEAKER: Now. let us take up the question hour. The matter is very clear. The Government made it clear that they will finish -- వారి 304 అరగంటలో పూర్తి చేసి మరో 304 అంటున్నారు. You can say your view on that.

శ్రీ వై. రామకృష్ణుడు:– రోశయ్య గారు రామాయణంలోపిడికల వేట అన్నారు. నిజమే సామెత ఉంది. రోశయ్య గారికి బాగా తెలుసు. అదే రామాయణంలో లంకాదహనం కూడా ఉంది. ఆ విధంగా సభా సమయం వృధా చేసింది ఎవరు? Let me say.

(అంతరాయం)

లాస్ట్ 2001 బడ్జెట్ సెషన్ 212 అవర్స్ అయింది. 29 డేస్ 212 అవర్స్. Let me say. 2002 బడ్జెట్ సెషన్‌లో 202 గంటలు 30 రోజులు. 2003 బడ్జెట్ సెషన్ 29 డేస్ 202 గంటలు. అంటే యాపరేజీన more than 200 hours ప్రతి బడ్జెట్ పైనమనం తీసుకుంటే. ఇప్పడు 30 రోజులు 163 గంటలు కూర్చున్నాము. 30 డేస్ అవుతోంది. 304 రాలేదు. 74 రాలేదు. 30 రోజులలో 200 గంటల పైన కూర్చున్నాము. ఈ రోజు గంటల గురించి మాట్లాడుతున్నారు. ఈ రోజు ఆకలి వేస్తే ప్రజల ఆకలి మర్చిపోయి సభ వాయిదా వేసుకుని పోయే సంప్రదాయంఈ ప్రభుత్వానికి ఉంటే అసలు మీకు తెలుసు. మేము రాత్రి 12 గంటల వరకు కూర్చున్న సందర్భాలు ఉన్నాయి. వారిలాగ 1.30 గంటలకు అడ్జర్న్ చేసి పోయే సంప్రదాయం తెలుగు దేశం ప్రభుత్వానికిఆనాడు లేదు. టిడిపి హయాములో ఆనాడు ఇష్యూస్ అన్నీ డిస్కస్ చేశాము. . ఇప్పుడు 74 లేదు. జీరో అవర్ లేదు. పిటిషన్స్ లేవు. టైమ్ అంతా వృధాగా ఎవరు పాడు చేశారు. మీరు 1.30 కి వాయిదా వేసుకుంటూ పోయారు. ఇంచుమించు 30 గంటలు లాస్ అయింది. ఆ లాస్ ప్రభుత్వమే భరించాలి అని మీకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. లెక్కలు చెప్పకండి. లెక్కలు చెబితే మీ బండారమే బయటపడుతుంది. ఈ రోజు మేము అడిగేది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. చేతివృత్తుల గురించి తీసుకోండి. తరువాత 304 తీసుకోండి. ఆ తరువాత మీరు ఏ సబ్జెక్ట్ అయినా తీసుకోండి. మేము కో ఆపరేట్ చేస్తాము.

ఉ. 11.00

ఆ విధంగా ఎంత మాట్లాడినా మేము కన్సిడర్ చేశాము మా ప్రభుత్వంలో. ఈ నాడు ఏది ఆ కన్సిడరేషన్? ఇది పబ్లిక్ యిస్యూ. రు. 1000 కోట్లు పోతోందనేది ఎలిగేషన్. Why they are not able to concede to our demand? It is a public issue. Why are you not able to answer that question? We demand that the Government should take up the second 304 immediately. తరువాత ఎన్ని గంటలు తీసుకున్నా కోఆపరేట్ చేస్తాము.

MR. SPEAKER: We have to close it now. We leave it here.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మరల, మరలా చెబుతున్నా. మేము పట్టిన కుందేటికి మూడే కాళ్లు. మేము చెప్పినట్లే సభ నడవాలి. మా సంఖ్యతో నిమిత్తం లేదు. బిఎసి ఎజండాతో నిమిత్తం లేదు. నేను యిక్కడ చెప్పేను కదా, ఫలానాదే ముందు తీసుకోవాలి. ముందుది వెనక్కు, వెనకది ముందుకు పెట్టాలి. ఇటువంటి మాటలతో కార్యక్రమం నడవదు. ఇది గౌరవప్రదం

కాదు. మేము టెండర్స్ మీద చర్చకు సంసిద్ధంగా వున్నామనే మాట ఫిబ్రవరి 14 వ తేదీనాడు జరిగిన బిఏసి సమావేశంలో మొదలుపెట్టి ఏ బిఏసి సమావేశంలో అంగీకారం తెలపలేదు? మీరు ఎందుకు యిప్పటివరకు నెట్టివేస్తున్నారు? మమ్ములను మీరు అనుకుంటున్నట్లుగానే మిమ్ములను గురించి కూడా అనుకుంటున్నారు. అది కాదు, యిప్పటికైనా కార్యక్రమం సజావుగా నడుపుకుందాము. మనం ఎజండా ప్రకారం నడుపుకుందాము. సమయం నిర్ధారించుకొని ఆ ప్రకారం నడుద్దాము. ఆ రకంగా నడుస్తే కార్యక్రమాలన్నీ సఫలీకృతం అవుతాయి. చర్చ అర్థవంతంగా జరుగుతుంది. అంతేకాని 'మేము చెప్పాము. ఇంతే జరగాలి' అని పట్టుదలకు పోవడం మంచిది కాదు.

మిష్టర్ స్పీకర్: ఇ. ప్రతాప్‌రెడ్డి గారూ, మాట్లాడండి.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

మీరు రిక్వెస్ట్ చేశారు. గవర్నమెంట్ వైపు నుండి వారు చెప్పేది వారు చెప్పారు. అరగంటలో 304 టేకప్ చేసి తరువాత మీ యిస్యూ టేకప్ చేస్తామన్నారు. The issue is closed and now I will take up the first question. Pratap Reddy garu, you please put your supplementary. ఉప ప్రశ్నలో అడిగేది అడగండి. క్లోజ్ చేద్దాము.

శ్రీ ఇ. ప్రతాప్ రెడ్డి: ఈరోజు మంత్రిగారు చెబుతున్నారు ఆనందనిలయంలోని విక్టోరియా మెమోరియల్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో పిలిచి మరీ అడ్మిషన్స్ యిస్తున్నామంటున్నారు. మేము కోరేది ఒకటే. యస్‌సి, యస్‌టి, బిసి, ఎవరికి పుట్టారో తెలియకుండా అనాథాశ్రమంలో బ్రతుకుతున్న వారికి న్యాయంగా రావలసిన రిజర్వేషన్స్ రావడం లేదు.

( ' ఇదేమి రాజ్యం, యిదేమి రాజ్యం, దోపిడి రాజ్యం , దొంగల రాజ్యం ' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు)

ఇసెట్, ఎంసెట్, మెడికల్ ఎక్కడా వీరికి అవకాశం దొరక్కుండా పోతోంది. అంతే కాకుండా వీరికి ఉద్యోగావకాశాలు కూడా దొరక్కుండా పోతున్నాయి.

( ' ఇదేమి రాజ్యం, యిదేమి రాజ్యం, దోపిడి రాజ్యం , దొంగల రాజ్యం ' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు)

అధ్యక్షా ( టిడిపి సభ్యులనుద్దే శించి ) వారు విజన్ 2020ని 420 చేశారేమో. తప్పులు చేసింది ఎవరో ఒకసారి గుర్తు చేసుకోమనండి.

( ' ఇదేమి రాజ్యం, యిదేమి రాజ్యం, దోపిడి రాజ్యం , దొంగల రాజ్యం ' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు)

MR. SPEAKER: Once again, I am requesting you to cooperate with the chair. After completing the question hour, I will take up it up. ప్రశ్న మధ్యలో వున్నాము. You cannot stall the House like this ప్రశ్న మధ్యలో వున్నాము. ఆ ప్రశ్న పూర్తి కానీయండి.

( టెండర్స్ పై చర్చ జరగాలి అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు )

The House cannot run like this. The House is adjourned for half-an-hour.

{Then the House adjourned at 11.06 a.m., for half-an-hour}

(విరామనంతరం, సభ తిరిగి ఉదయం 11 గం .56 ని.లకు ప్రారంభమయింది. అధ్యక్షస్థానంలో గౌరవ సభాపతి ఉన్నారు )

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## మరియు

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

(అనుబంధము – 1)

MR.SPEAKER: All questions, including Short Notice Questions are deemed to have been answered. All Papers are deemed to have been laid on the Table. All the Reports are deemed to have been presented.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Annual Report of the Andhra Pradesh State Minorities Commission for the year 2003 - 2004, as required under Section 13 of Andhra Pradesh State Minorities Commission Act, 1998.
2. A copy of the 25th Annual Report of the Andhra Pradesh Dairy Development Corporation Limited for the year 1999 - 2000, in compliance with Section 619-A of the Companies Act, 1956 alongwith the reasons for the delay.

## కమిటీ నివేదికల సమర్పణ

### ప్రభుత్వ లెక్కల సమితి నివేదికల సమర్పణ

SRI Y.RAMAKRISHNUDU, CHAIRMAN, PUBLIC ACCOUNTS COMMITTEE: Speaker Sir, I beg to present the following Reports.

1. First Report on the Report on the Comptroller and Auditor General of India (Civil and Revenue Receipts) and Appropriation Accounts for the year 1995-96 pertaining to Education Department.
2. Second Report of the Report on the Comptroller and Auditor General of India (Civil and Revenue Receipts) and Appropriation Accounts for the year 1997-98 pertaining to Social Welfare Department.
3. Third Report on the Reports of the Comptroller and Auditor General of India (Civil and Revenue Receipts) and Appropriation Accounts for the years 1996-97 and 1997-98 pertaining to Transport, Roads and Buildings Department.
4. Fourth Report on the Report of the Comptroller and Auditor General of India (Civil and Revenue Receipts) and Appropriation Accounts for the year 1995-1996 pertaining to Environment, Forests, Science and Technology Department.
5. Fifth Report on the Reports of the Comptroller and Auditor General of India (Civil and Revenue Receipts) and Appropriation Accounts for the years 1998-99, 1999-2000, 2000-2001 and 2001-2002 pertaining to Agriculture and Cooperation Department."

MR.SPEAKER: Reports presented.

## ప్రభుత్వ బిల్లు

## 2005, ఆంధ్రప్రదేశ్ శ్రీ వెంకటేశ్వర పశుసంవర్ధక విశ్వవిద్యాలయము బిల్లు

(ప్రతిపాదించబడినది)

MINISTER FOR ANIMAL HUSBANDRY AND DAIRY DEVELOPMENT (SRI G.SURYA RAO): Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce Sri Venkateswara Veterinary University Bill, 2005."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce Sri Venkateswara Veterinary University Bill, 2005."

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

(శ్రీ ఇ. ప్రతాపరెడ్డి నుండి అంతరాయం )

MR.SPEAKER: All the questions are deemed to have been answered అని చెప్పాను. I am sorry. The answer will be given to you. Now we are going on Short Discussion on Problems faced by artisans.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి : ఈ ఒక్క దానికి ఆన్సర్ ఇవ్వమని చెప్పండి.

MR.SPEAKER: One minute. The answer will be given to you. ఇప్పుడు చేతి వృత్తుల కార్మికుల పైన చర్చ.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, ఆర్టిజాన్స్ మీద చర్చ పెడతామంటున్నారు. మాకేమి అభ్యంతరం లేదు. అది అయిన వెంటనే టెండర్స్ మీద మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. అట్లా ఇస్తామని మీరు చెప్పారు. కాబట్టి మీరు ఆ విషయాన్ని క్లారిఫై చేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : ఆర్టిజాన్స్ మీద చర్చ ఇప్పుడు జరుగుతుంది. After discussion on artisans, I will take up 304. In that 304, you wanted your 304 to be taken first. That I am discussing with them. I will speak to them and finalize. In the meanwhile, let us start discussion on artisans.

శ్రీ వై. రామకృష్ణుడు : అట్లా కాదు సార్, క్లారిఫై చేయండి.

MR.SPEAKER: I made my point very clear. ముందుగా చేతి వృత్తుల కార్మికుల సమస్యలపైన చర్చ. ఆ తరువాత మీరు చెప్పిన రిక్వెస్టు ఏమిటంటే, ముందు మీ 304 తీసుకోవాలని. That I am discussing with them. Let me speak to them. Let the Debate first continue.

శ్రీ పి. కేశవ్ : సార్, అడ్జర్న్ చేశాక మేము ఇంతసేపు కూర్చొన్నాము. We have been waiting for the last 35 days for discussion.

మిస్టర్ స్పీకర్ : మీరే కాదు, మేము కూడా కూర్చొన్నాము. ఎస్...రామకృష్ణుడుగారూ.....

శ్రీ వై. రామకృష్ణుడు : సార్, లోపల కూడా మేము మీ దగ్గర డిస్కస్ చేసినపుడు, చాలా స్పెసిఫిక్‌గా చెప్పాము. ఆర్టిజాన్స్ మీద చర్చకు మాకెలాంటి అభ్యంతరం లేదు. దానిని తీసుకున్న తరువాత మా టెండర్స్ విషయం తీసుకోమని అడిగాము. ఆ విధంగా చెప్పితే బాగుంటుంది. ఆర్టిజాన్స్ అయిన వెంటనే టెండర్సు తీసుకోవాలి. దాని గురించి లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారు చెపితే బాగుంటుంది. వారికి అభ్యంతరం లేదని చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణుడుగారూ, మీ రిక్వెస్టు గురించి మీరు చెప్పారు. గవర్నమెంట్ also వారి 304 గురించి అరగంట తీసుకుని పూర్తి చేస్తామన్నారు. మీ రిక్వెస్టు కూడా ఉంది. డెఫినెట్‌గా చర్చకు తీసుకోమని చెపుతున్నారు.
మ.12.00

మిస్టర్ స్పీకర్ : ఇది చేతి వృత్తుల కార్మికులపై చర్చ.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి : మీరు మా రెస్క్యూకి రావాలి అధ్యక్షా.

MR. SPEAKER: Please take your seats. మీరు పేర్లు రాసి ఇవ్వండి ఎవరెవరు మాట్లాడతారో, send the names. Yes, now Narasimhaiah garu, you please start discussion.

SRI P.KESHAV: For the last 40 days, we have been waiting. It is not that we are waiting for forty minutes.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, బడ్జెటుకు సంబంధించి చివరి అంకంలో ఉన్నాము. జనాభాలో సుమారుగా 50 శాతం పైన చేతి వృత్తుల వాళ్లు ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ : అవునండీ, చర్చ వారు ప్రారంభించారు. నేను మాట్లాడతానని చెప్పాను. చర్చ ప్రారంభం కానివ్వండి. Let the Debate begin. I will speak to them. ఈ చర్చ ప్రారంభించేక I will call them and speak to them. చర్చ ప్రారంభం కానివ్వండి. చేతి వృత్తుల వారి మీద చర్చ ప్రారంభం కానివ్వండి. Let the Short Discussion begin. చేతి వృత్తి కార్మికులపై చర్చ ప్రారంభం కానివ్వండి. I will try to find a way out. I will try as to how best we will try to take it up. వారు అర్ధ గంటలో పూర్తి చేస్తామని చెప్పారు. I will call them once again. నరసింహయ్య గారూ.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Let him speak. చర్చ అయితే పూర్తి కానివ్వండి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా. ఇది చాలా బాధాకరం

మిస్టర్ స్పీకర్ : చేతి వృత్తుల వారి మీద చర్చ. వారిని మళ్లీ పిలిచి మాట్లాడతాను. Let me explore. వారు అర్ధ గంట కావాలని అన్నారు. అవును. Yes, I will call them again and try to convince them. చర్చ ప్రారంభించనివ్వండి. ఈ అంశం ఇప్పుడు రాదు కదా? ఈ చర్చ పూర్తి కానివ్వండి. చర్చ ప్రారంభించాము, కొనసాగించనివ్వండి. ప్రారంభమైనాక వాళ్లను పిలిచి మాట్లాడతాను. This is not fair. చర్చ ప్రారంభించాము. Let the Debate go on. It cannot be allowed like this. Please take your seat. We will try to work out the 304.

( తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు '' కావాలి, కావాలి టెండర్ల అవినీతిపై చర్చ కావాలి'' అంటూ గట్టిగా నినాదాలివ్వసాగేరు.)

మిస్టర్ స్పీకర్ : నరసింహయ్య గారూ, చర్చ ప్రారంభించండి. నేను మధ్యలో వాళ్లను పిలిచి మాట్లాడతాను. చర్చ అయితే స్టార్టు చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య : ప్రధాన ప్రతిపక్షానికి నా విజ్ఞప్తి ఏమిటంటే, చేతి వృత్తుల అంశం మీద మాట్లాడేకనే 304కింద ముందున్న కాంగ్రెసు వారికి సంబంధించింది ఉంది కాబట్టి, దానిని వర్కవుట్ చేస్తామని అంటున్నారు. మాట్లాడతానని అంటున్నారు కదా. మేము అనేది, రోశయ్య గారు కూడా ఆలోచించవలసిన అంశం ఇది. ఇంతకు ముందు చంద్రబాబు గారితో ఈ విషయం మాట్లాడి ముందు చేతివృత్తుల వారి గురించి మాట్లాడాలి, తర్వాత టెండర్సు అని చెప్పినపుడు మీరు మాట్లాడండి అన్నారు. రోశయ్య గారు కూడా ఆలోచించి, సానుకూలంగా స్పందిస్తే సభ సజావుగా కొనసాగుతుంది. రోశయ్య గారిని అడిగేదేమిటంటే, 30 నిముషాలు వారు మాట్లాడతామంటున్నారు. ఆలోచించాలి. అప్పుడే సభ సజావుగా జరగడానికి వీలుంటుంది.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి : రోశయ్య గారిని మాట్లాడమనండి.

మిస్టర్ స్పీకర్ : అవునండీ. వారిని చర్చ స్టార్టు చెయ్యనివ్వండి. నరసింహయ్య గారూ, please continue with the debate. స్టార్టు చేయండి. Let him continue with the Debate. చర్చ వారిని స్టార్టు చేయనివ్వండి.

శ్రీ పి. కేశవ్ : పొద్దున్న ఎనిమిదిన్నర గంటల నుంచి అడుగుతున్నా గవర్నమెంటు రెస్పాండ్ కావటం లేదు.

MR. SPEAKER : You cannot dictate like that**.** What is this? Take your seat. No, I am not allowing. మీరు మాట్లాడాలి, వారు మాట్లాడాలి అంటే ఎట్లా? అది నేను చెప్పాలా మీరు చెప్పాలా? No, I am not allowing.

శ్రీ నోముల నర్సింహయ్య : ఇప్పటికే సభా సమయం వృధా అయింది. సభను ఆర్డరులో పెట్టండి అధ్యక్షా.

( ' టెండర్ల అవినీతిపై చర్చ జరగాలి' అంటూ తెలుగుదేశం పక్షానికి చెందిన గౌ. సభ్యులు నినాదాలివ్వసాగేరు.)

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణుడు గారూ, చేతి వృత్తుల వారి మీద చర్చ స్టార్టు చేశాక, we will continue it. ఈ రోజు రెండు 304లు ఉన్నాయి. The question is which to take up first. I will call him. We will work it out. ఆ లోపల ఈ చర్చ స్టార్టు చేయనివ్వండి.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా.

MR. SPEAKER : We will start the discussion. You have made your plea so many times. You want me to take up your 304 first. It is the same point you are talking so many times.

(INTERRUPTIONS)

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, మేము అడిగింది, ఇక్కడైనా మీ ఛాంబరులోనైనా ఒక్కటే అడుగుతున్నాం. ఆర్టిజన్స్‌పై డిస్కషను తర్వాత తప్పకుండా టెండర్సు విషయం తీసుకుంటామని మీ నుంచి గాని, ప్రభుత్వం నుంచి గాని అష్యూరెన్సు రావాలి. అష్యూరెన్సు ఇవ్వమనండి. మేము కూర్చుంటాము. అష్యూరెన్సు ఇవ్వమనండి రోశయ్య గారిని.

మిస్టర్ స్పీకర్ : అప్పటి నుంచి నేను చెప్పేది ఏమిటి? మీరు గాని, రోశయ్య గారు గాని, I am not only trying to assure but I am putting in all the efforts. I am aware of your feelings. Can't you appreciate this? ముందు చేతివృత్తుల వారి మీద చర్చ జరగనివ్వండి. Yes, I will call them and I will talk to them. Let the discussion on rural artisans go on.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, నా అపీల్ ఏమిటంటే, ఇప్పటికే మూడున్నర గంటల టైము వేస్టు అయింది. జనం చూస్తున్నారు. ఇప్పటికే సభ్యుల హక్కులు పోయాయి. దాదాపు 10 అంశాలు పోయాయి. రెగ్యులేట్ చేస్తే, ఇప్పుడున్న ఎజెండాను పూర్తి చేయడానికి అవకాశం ఉంటుంది. ఆర్టిజన్స్ అన్నారు. దాదాపు 45 నిమిషాలో, ఒక గంటో పెట్టండి. అగ్రికల్చర్ టెక్నాలజీ గురించినది చాలా ఇంపార్టెంటు. మళ్లీ అసెంబ్లీ కన్వీన్ కావడానికి 3-4 నెలలు పట్టవచ్చు. ఈ లోపల, వీరి నుంచి ఎడ్వయిజ్ ఏం వస్తుందో ఒక్కొక్క పార్టీకి నాలుగైదు నిమిషాలు ఇవ్వండి. నేను నాలుగైదు నిమిషాల్లో ముగిస్తాను. అర్ధగంటలో 100 శాతం కంప్లీట్ చేస్తామని చెబుతున్నాను. 30 నిమిషాల్లో కంప్లీట్ చేయకపోతే, 31 వ నిమిషంలో you close it and go to tenders. తర్వాత ఎక్సైజు ఉంది.

మ 12 . 10

నాలుగు రోజుల నుండి కట్ట మోసుకుని రావడం తీసుకుని పోవడం జరుగుతున్నది . ఎన్ని ఇస్యూలు ? ఇప్పటికి ఇది చాలు . వాళ్లు రియలైజ్ కావలసినది This is not the TDP Office. They cannot dictate terms. ఇది మంచిది కాదు . ఇది ఇప్పటికిప్పుడు అయ్యేది కాదు . ఇప్పటికే దాదాపు 25 గంటల సమయాన్ని వృధా చేశారు . ఈ రోజు మూడున్నర గంటలనుండి చేస్తున్నారు . జనం మన పరిస్థితి , ప్రవర్తన చూస్తున్నారు . Through you I appeal that good sense prevails. ఇప్పటికైనా మంచి మార్గానికి రండి . దయచేసి రెగ్యులేట్ చేయండి . అరగంట కానీ, 1 గంట కాని లేకపోతే ఒక నిముషం ముందే క్లోజ్ చేయండి . We abide by them. We will not go to other issues.

మిస్టర్ స్పీకర్ ః వారు చెప్పారు . He wants to close it in half an hour's time. If you are not convinced on that, let the Debate begin, I will call again and we will find a way out.

శ్రీ వై. రామకృష్ణుడు ః అధ్యక్షా, టిడిఎల్‌పి ఆఫీసో లేక సిఎల్‌పి ఆఫీసో చాలా స్పష్టంగా సిఎల్‌పి ఆఫీసని తెలుస్తున్నది . తమరు మాకు మాట ఇచ్చారు . తప్పకుండా ప్రభుత్వంతో మాట్లాడుతామని అన్నారు . ప్రభుత్వం ముందు 304 తరువాత మిగతావి అంటున్నారు . తమరు చెప్పింది కూడా .......

మిస్టర్ స్పీకర్ ః నేను ఆఫీసుకు పిలిపించి మాట్లాడాను .

శ్రీ వై. రామకృష్ణుడు ః హౌస్ నడిపేది తమరు . తమరు గవర్నమెంట్‌తో మాట్లాడుతామని అన్నారు . తమరు మాట్లాడుతున్న సందర్భంలో మంత్రిగారు లేచి మా 304 ముందు తీసుకోవాలి అని తమరికి కాంట్రడిక్టరీగా మాట్లాడుతున్నారు . వాళ్ల ఆఫీసు అనుకుంటున్నారు . ఇది ముఖ్యమైన ఇస్యూ . ఆర్డినెన్స్ అయిన తరువాత మా 304 తీసుకోవాలి . ఆర్డినెన్స్ అయిన తరువాత మా 304 చేస్తామని చిన్న ప్రామిస్ లేకపోతే హామీ మీరు ఇవ్వండి . లేకపోతే గవర్న మెంట్ నుండి మా 304 తీసుకోము అంటే మేము కోపరేట్ చేయము .

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః అధ్యక్షా, ఏమి నీతులు వల్లిస్తున్నారు ? ఇంత నీతులు వల్లిస్తుంటే జనం చూస్తున్నారు . It is not closed door. జనం మీ చేష్టలు చూస్తున్నారు . మూడున్నర గంటల నుండి మీ ఆదేశాలు డిస్ – ఒబే , డిఫై చేసి ఖాతరు చేయకుండా ప్రవర్తించుతూ, చాలా బుద్ధిమంతులు మాదిరిగా ప్రవర్తిస్తున్నారు . దయచేసి రెగ్యులేట్ చేయండి . ఈ రోజు వున్న ఎజెండా మొత్తం పూర్తి చేద్దాము . అన్నీ మాట్లాడుదాము . మహానుభావులారా ఇక చాలు . వాళ్ల పరిస్థితి చూస్తే సబ్జక్టు లేదు . ఏదో స్టాల్‌చేశామని గొప్పగా పేపర్లో గుమ్మడికాయంత అక్షరాలతో రావాలి . డిస్కస్ చేయడానికి సబ్జక్టు లేదు . గత మూడున్నర గంటల నుండి స్టాల్ చేస్తున్నారు . వాళ్లు ఒకసారి గతంలో 9 సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నపుడు మేము ఏ విధంగా ఎక్కువ అంశాలు తెచ్చుకునే వాళ్లమో చూసుకోవాలి . వారు పూర్తిగా అందులో ఫెయిల్ అయ్యారు . వారి స్ట్రాటజీ ఇది .

మిస్టర్ స్పీకర్ ః చర్చ ప్రారంభ చేద్దాము . I will call again and we will work it out. చేతివృత్తుల కార్మికులపై చర్చ స్టార్ట్ చేద్దాము .

శ్రీ తమ్మినేని వీరభద్రం (ఖమ్మం )ః సార్, సభలో జరుగుతున్న ఈ విషయాలలో అంతిమ నిర్ణయాధికారం సభాపతిగా మీకు ఉంది దానిని మేము గౌరవిస్తాము . జరిగిన విషయాలు మీ దృష్టికి తేవడం అవసరమని నేను భావిస్తాను . మొదటిసారి సభలో కొంత చర్చ, అల్లరి జరిగిన తరువాత పెద్దలు రోశయ్యగారి దగ్గరకు వేరే పనిమీద పోయి సందర్భంగా చర్చకు వచ్చినపుడు నేను నోముల నర్సింహయ్యగారు ఒక ప్రతిపాదన పెట్టాము . ఆ చర్చ కావాలి, ఈ చర్చ కావాలి అని గొడవ తో ఏ చర్చ లేకుండా పోవడం సరైనది కాదు . ఏదయితే మేము ఇచ్చామో ఆ ఇచ్చిన ఆర్డినెన్స్ మీద చర్చకు – టెండర్లపైన వారు ఇచ్చినంత మాత్రాన ఆ చర్చ టిడిపి వారిది కాదు . రాష్ట్రప్రజలకు సంబంధించింది . చేతివృత్తులపైన మేము ఇచ్చినా అందరికీ సంబంధించిన విషయం . ఈ రెండు ముఖ్యమైన విషయాల పైన చర్చ తీసుకోవాలని ప్రతిపాదించినపుడు రోశయ్యగారు అంగీకరించారు . ముందుగా చేతివృత్తుల సమస్య మీద తీసుకుందాము . గంటమాత్రం కేటాయించి, ఏ పార్టీ వారికి ఎంత సమయం కేటాయించుతారో ఖచ్చితంగా స్టికాన్ అయే విధంగా పెట్టుకుందాము . ఆ విధంగానే తరువాత టెండర్లకు చర్చ పెట్టుకుందాము, మేము బాబుగారితో మాట్లాడుతామని అడిగాము . అడిగినప్పుడు మాట్లాడమని ఒప్పుకున్నారు . మాట్లాడమని అంటే నేను, నర్సింహయ్యగారు స్వయంగా టిడిపి ప్రతిపక్ష నాయకుడిగారి ఆఫీసుకు వెళ్లాము . మీ తగాదాల్లో ముఖ్యమైన విషయాలు చర్చకు రాకుండా పోతుంది . అని అడిగినపుడు ముందు టెండర్లు పెట్టమని పట్టుబట్టారు . ముందు టెండర్లయితే ఒప్పుకుంటాము అని వారు అన్నపుడు, మేము ఫ్లెక్సిబిలిటీ ఉండాలి, మా మాట వినండి, దీనివలన ఏదీ చర్చకు రాకుండా పోతుంది అని వొత్తిడి చేసిన తరువాత ఆలోచిస్తామని చెప్పి చివరకు ఒప్పుకున్నారు . ఇక ఎక్కడా వెనక్కుపోవలసిన అవసరం లేదు . చేతివృత్తుల సమస్యమీద గంట, గంటన్నరలో పూర్తిచేసి కావాలంటే, పొడిగించుకుందాము . ప్రభుత్వం ఆ తరువాత టెండర్ల చర్చ తీసుకుందామని హామీ ఇస్తే చాలా సజావుగా సభ నడుస్తుంది .

శ్రీ కె రోశయ్య ః అధ్యక్షా, వారు చెప్పింది న్యాయం . మీరు ఎన్ని గంటలకు నాతో మాట్లాడారు ? 11 గంటలకు వచ్చారు . మాట్లాడినప్పుడు నేను ఏమి చెప్పాను ? మీరు చేతివృత్తుల మీద టైం పెట్టి ఫిక్స్ చేయండి దాని తరువాత తీసుకుందాము అనే మాట చెప్పాను . క్వశ్చన్ అవర్ పూర్తయి ఆ తరువాత తీసుకుందామని వారు చెప్పారు . క్వశ్చనవర్ అబాండన్ చేసి వాళ్ల ఇష్టం వచ్చినట్లు గందరగోళం చేస్తూ, డిక్టేట్ చేస్తూ, మా తల ఎక్కి కూర్చుంటాను అని చెబితే, క్వశ్చన్ అవర్ పూర్తయిన గంటంబావు తరువాత, ఆ పెద్దమనిషి ముందు మాట్లాడుకుంది 11 గంటలకు అని సూచనచేస్తే నేను ఆ సూచనను ఆమోదించాను . అవతల వాళ్లు ప్రతి కార్యక్రమానికి అడ్డుతగులుతూ ఉండకపోతే, ఇప్పటికి చేతివృత్తుల పై సగం పైగా చర్చ జరిగేది . టెండర్ల పైన వచ్చేది . అలా కాకుండా మేము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అని గంటన్నర నుండీ, ఉదయం 8 . 30 నుండి సభా కార్యక్రమాలకు అడ్డుతగులుతూ ఉంటే, మేము మెతకగా, మంచిగా ఉంటే, ఇది ఎంతవరకు ? దయచేసి అర్థం చేసుకోండి . 11 గంటలకు సలహా చెప్పారు . ఒప్పుకోవచ్చు కదా ? ఒప్పుకుంటే ఈ సమస్య ఎందుకు వస్తుంది ? ఇప్పటికయినా నర్సింహయ్యగారిని చేతివృత్తుల సమస్య మీద చర్చ ప్రారంభించమనండి . అది కూడా ఎజెండాలో రెండవ సబ్జక్టుగా ఉంది . వీరభద్రంగారు చెప్పిన మాటకు భిన్నంగా ఎందుకు వెళుతున్నాను అంటే, వారి ప్రవర్తన సవ్యంగా లేదు కనుక మాటకు కట్టుబడి లేరు కనుక మేము ఒప్పందానికి కట్టుబడి ఉండవలసిన పనిలేదు . లేకపోతే ఒకటేమిటి ? సాయంత్రం 5 గంటల వరకు కూర్చుందాము . దానికి కూడా మేము సిద్ధంగా వున్నాము . సమస్య చర్చిద్దాము . సభనుండి వెళ్లకుండా ఇక్కడే కూర్చుని చర్చిద్దాము .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు (కుప్పం ) ః అధ్యక్షా, వీరభద్రంగారు, నర్సింహయ్యగారు నా దగ్గరకు వచ్చారు . వారు కూడా వినాలి . మీద్వారా వారికి రిక్వెస్ట్ చేస్తున్నాను వారు వింటే బాగుంటుంది . రెండవసారి హౌస్ ఎడ్జర్న్ చేసినపుడు, నర్సింహయ్యగారు, వీరభద్రంగారు మేము రోశయ్యగారితో మాట్లాడాము దీనివలన చాలా సమయం పోతుంది, మీరు ఒప్పుకుంటే ఆర్టిజన్స్ ముందు పెట్టుకుందాము, తరువాత టెండర్లు తీసుకుందాము అంటే కాదు చాలా ముఖ్యం, వారం రోజుల నుండి చెబుతున్నాము, టెండర్ల సమస్య మాకు ముఖ్యం . ఎట్టి పరిస్థితులలోను టెండర్లు తీసుకోవాలని చెప్పాను . చెప్పగానే బెల్ అయింది . లోపలకు వచ్చాను . రోశయ్యగారు ఒప్పుకున్నారు, మీరు కూడా ఒప్పుకోండి అంటే, రామకృష్ణుడు గారు చెప్పారు . మూడవసారి ఎడ్జర్న్ చేయకముందే, కావాలంటే రికార్డు చూడండి . ఆర్టిజన్స్ సమస్యలు ఒక గంటలో పూర్తిచేయండి . తరువాత టెండర్లు తీసుకోవాలని చెప్పారు . అదే ఆలోచనతో బిఏసి మీటింగ్‌లో కూడా పిలిస్తే చెప్పాము . ఒక పెద్దమనిషిగా ఉండి, మీరు అనుభవంలో, వయసులో అందరికంటే పెద్దగా వున్నారు . చిన్న చిన్న విషయాలు ఇస్యూ చేసుకుంటూ, కావాలని హౌస్‌ను సజావుగా రన్ చేయాలని అనుకోవలసిన వ్యక్తులు మీరే అడ్డుపుల్లలు వేయడం మంచిది కాదు .

మ.12.20

మార్నింగ్ జరిగింది ఒకసారి గుర్తు పెట్టుకోండి రోశయ్య గారూ, అప్పుడు చెప్పకూడదని నేను చెప్పలేదు. స్పీకరు గారు రిగ్రెట్స్ చెప్పమంటే జనార్ధన రెడ్డి గారు లేచి రిగ్రెట్స్ చెప్పారు. వెంటనే స్పీకరు గారు ఇస్యూ ఈజ్ ఓవర్ అని చెప్పిన తరువాత మళ్లీ మీరు లేచి అన్‌కండిషనల్‌గా రిగ్రెట్స్ చెబితే తప్ప మేము ఒప్పుకోమని అన్నారు. నేను అనేది మీకు హుందాతనం వుండాలి. మీ వయసుకు తగినట్లుగా వుండాలి. మీ అనుభవానికి తగినట్లుగా మీరు హుందాగా ప్రవర్తించాలి కాని, కజ్జాల కోసం, గిల్లి పెట్టి గలాట చేసుకోవడం మంచిది కాదు.

మీకు కొన్ని బాధ్యతలున్నాయి. ఈ హౌజ్‌ను రన్ చేయవలసిన బాధ్యత మీ మీద వుంది. మీరు లెజిస్లేటివ్ అఫైయిర్స్ మినిస్టర్‌గా, ఈ హౌజ్‌లో ఎవరు తొందర పడినా సర్ది చెప్పాల్సింది పోయి, మీరే ఈ హౌజ్‌లో ఉద్రిక్త పరిస్థితులను తీసుకు

వస్తున్నారు, ఇది మంచి పద్ధతి కాదు. వీర భద్రం గారిని నేను స్పష్టంగా అడిగాను. రోశయ్య గారు ఒప్పుకున్నారా అని అడిగి, ఒప్పుకున్నారని చెప్పిన తరువాతనే మేము ఆర్టిజాన్స్ ఇష్యూ మాట్లాడడానికి ఒప్పుకున్నాము. ఆ విధంగా పట్టూ విడుపులుండాలి కాని, మేము అనుకున్నదే జరగాలనుకోవడం కరెక్ట్ కాదు. దయచేసి హౌజ్‌ను సజావుగా నడిపించడానికి సహకరించ మని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడు గారికి నా పట్ల వున్న గౌరవానికి కృతజ్ఞతలు తెలియజేస్తు న్నాను. నేను వయస్సులో పెద్దవాడినే కాని ఈ దేశంలో పేరు ప్రఖ్యాతుల విషయంలో వారితో ఎన్నో వంతు వుంటాను ? ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కాదు, దేశ రాజకీయాలనే ఒంటి వేలు మీద గిరగిరా తిప్పిన ఖ్యాతి కలిగిన వారు. అటువంటి మీరు ప్రతిపక్ష నాయకులుగా వుంటూ, ఈ హౌజ్‌ను సక్రమంగా నడిపించడానికి ప్రయత్నం చేస్తున్నారా అనేది ఒక్కసారి మీరు గుండెల మీద చెయ్యి వేసుకుని ఆలోచించండి.

హౌజ్‌లోకి వచ్చిన దగ్గర నువంచి ' లేవండి, లేవండి ' అంటూ రెచ్చగొట్టి సభా కార్యక్రమాలకు అడుగడుగునా అడ్డు తగులుతూ, సభా మర్యాదలను మంట గలుపుతూ నాకు నీతులు చెబుతారా ? మీరు అనుసరించి నాకు చెప్పండి. వయసులో చిన్న వారైనా మీమాటను నేను గౌరవిస్తాను. మీరు అనుసరించి, నేను అనుసరించాను, రోశయ్య గారూ మీరు ఆలోచించండని చెప్పండి, నేను ఆమోదించకపోతే అప్పుడు చెప్పండి. మీరు చేసే వ్యవహారమేమిటంటే అట్లా కాకపోతే ఇట్లా, ఇట్లా కాకపోతే అట్లా కెలుకుతున్నారు, గిల్లుతునారు. ఏమిటండీ ఇది ?

ఉదయం 8.30 గంటలకు సభ ప్రారంభమైంది. క్వశ్చన్ అవర్ అవనిచ్చారా ? చంద్రబాబు నాయుడు గారూ మీరు ఆలోచించండి. అసలు మీరు ఎజండాను ప్రారంభం కానిచ్చారా ? మీరసలు ఏ రోజు కార్యక్రమాలను సజావుగా నడవనిచ్చారు ? మీ సహకారం ఏమిటి ? ప్రతిపక్ష నాయకుడిగా మీరు తీసుకున్న బాధ్యత ఏమిటి ? మీరు నియమాలకు ఇచ్చిన గౌరవం ఏమిటి ? మీరు గౌరవం ఇచ్చి నాకు చెప్పండి. ' ఏమయ్యా నా కంటే పెద్ద వాడివి, ఇట్లా వ్యవహరిస్తున్నావు అంటే బాగుంటుంది కాని నా కంటే అనేక రకాలైన బాధ్యతలను నిర్వహించిన వాడివి. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా బాధ్యతలను నిర్వహించిన వాడివి.

మీకింకా వయసుంది. మళ్లీ భవిష్యత్తులో పరిపాలన చేయాలని కోరుకునే వారు. నేనా కోరికలు ఉడిగిపోయిన వాడిని, నేను కోరికలు వున్న వాడిని కాను. సభను నిబంధనల ప్రకారం నడుపుకుందామని నెత్తీ నోరూ మొత్తుకుని ప్రతిరోజూ చెబుతున్నాను. జనార్ధన రెడ్డి గారు ఏదో అంటే నేను మళ్లీ లేవనెత్తానని అంటునారు. చంద్రబాబు నాయుడు గారూ ఒక్క మాట చెప్పండి. జనార్ధన రెడ్డి గారు వాడిన భాష కాని, ప్రవర్తించిన తీరు కాని గౌరవ ప్రదంగా వుందా ? చెప్పండి. ఆయన ప్రవర్తన సభలో హుందాగా వుంది, గౌరవ ప్రదంగా వుందని మీరు సర్టిఫై చేస్తారా ? మీరు సర్టిఫికెట్ ఇస్తే ఇవ్వండి.

( డా. నాగం జనార్ధన రెడ్డి చే అంతరాయం )

అదే వద్దంటున్నాను. గద్దింపులు, కేకలు, రంకెలు వద్దంటున్నాను. మీరు చెయిర్‌ను ఉద్దేశించి మాట్లాడండి.

( తిరిగి అంతరాయం )

డోలు వాయించి కొట్టడానికి నా దగ్గర డోలు లేదు. జనమంతా చూస్తున్నారు. సభంతా ఉదయం 'ఛీ','ఛీ','ఛీ', అన్నా కూడా ఇంకా మాట్లాడుతున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఫ్లోర్ లీడర్స్ అందరూ ఇక్కడే వున్నారు. నేను ఎట్లా మాట్లాడాను, రోశయ్య గారు ఎట్లా మాట్లాడారో, హౌజ్‌ను ఎడ్జర్న్ చేసి, మొత్తం రికార్డ్స్‌ను తెప్పించి చూసి, ఎవరికి ఏమి చెప్పాలో చెప్పండి. నేనేమీ బాధ పడను. ఈ హౌజ్‌లో మమ్మల్ని తిడుతున్నారు. జనార్ధన రెడ్డి గారిని ఏ విధంగా ఇన్‌సల్ట్ చేయాలో ఆ విధంగా చేస్తున్నారు. మేము అది కూడా మరచిపోతున్నాము. దానిని కనీసం మేము కౌంటర్ కూడా చేయడం లేదు. వీరభద్రం గారు, నోముల నర్సింహయ్య గారూ వున్నారు. వారు చెప్పిన మాటలకు కట్టుబడతారా ? లేక రోశయ్య గారు మాటి మాటికీ మాట మారుస్తారా?

ఎవరెవరు దేశంలో ఏ రోల్ ప్లే చేసారో, ఏ రోల్ ప్లే చేయబోతున్నారో, అది కూడా ఎగతాళిగా మాట్లాడినా నాకు బాధలేదు, అది వారి నైజం కాబట్టి నేను బాధ పడను. కాని, మా పార్టీ తరపున ఒక నిర్ణయం తీసుకున్నాము. ఇరిగేషన్ టెండర్ల విషయంలో, ఈ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచీ మేము 5, 6 ఇష్యూలకు సంబంధించి మీకు ఇచ్చాము. 3-3-2005 నాడు మీకొక లెటర్ వ్రాసాను. ఆ లెటర్‌లో ఆర్టిజాన్స్‌కు సంబంధించి కాని, ఇరిగేషన్ టెండర్లకు సంబంధించి కాని, ఆ రెండు సబ్జక్ట్‌లూ కావాలని అన్నాను. ఇదే హౌజ్‌లో ఎడ్జర్నమెంట్ మోషన్స్ ఇచ్చాము. ప్రతి రోజూ మీ దగ్గరకు వచ్చి చర్చకు తీసుకోమని చెప్పాము.

ఇదే హౌజ్‌లో మీకు సహకరించాలనే ఉద్దేశ్యంతో ఎడ్జర్నమెంట్ మోషన్స్ ఇవ్వకుండా కూర్చుండిపోయిన సందర్భాలు కూడా వున్నాయి. మధ్యాహ్నానికి ఎజండా కంప్లీట్ చేయకపోతే మీ దగ్గరకు వచ్చి మళ్లీ అడిగాము. ఇది కాలేదు, ఇది రాదు, కావాలనే రూలింగ్ పార్టీ దీనిని ఎవాయిడ్ చేయాలని ప్రయత్నిస్తునారని, ఆ విధంగా ఈ అసెంబ్లీలో చర్చకు రాకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నారని మొదటి నుంచీ మేము అనుమానం వ్యక్తం చేసాము. ఈ రోజు ఉదయం నుంచీ ఏమి జరిగిందీ మీరు చూస్తునే వున్నారు.

కమ్యూనిస్టు పార్టీ వారు ఏదైతే మాట్లాడారో, మేము దానికి కట్టుబడి వున్నాము. ఇది చాలా ముఖ్యం, దయచేసి దీనిని అర్ధం చేసుకోండి. ఆర్టిజాన్స్‌కు ఉపాధి కల్పనకు కాని, కరువు నివారణ చర్యలకు కాని, రైతుల ఆత్మహత్యల నివారణకు కాని మనకు డబ్బులు కావాలి. ఇరిగేషన్ టెండర్లలో పేరుకుపోయిన అవినీతిని అరికట్టినట్లయితే డబ్బులు వస్తాయి. అందుకనే నేను మీ ద్వారా రిక్వస్ట్ చేసేది, .....

( ఈ దశలో మైక్ కట్ చేయబడింది )

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఇదే ఇష్యూ టేకప్ చేస్తున్నానని చెబుతున్నాను. Yes, we are taking it up. Please take your seats now.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సర్, ఇది న్యాయంగా వుందా ? ఒక అపోజిషన్ లీడర్‌కు మైకు కట్ చేస్తారా ? ఆ మంత్రి గారు లేచి ఎంతసేపు మాట్లాడినా వారికి మైకు కట్ చేయరు.

( తిరిగి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : అవునండీ, what did I say? What is this? We are taking up the same issue.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : రోశయ్య గారు మాట్లాడిన మాటలను విత్‌డ్రా చేసుకోమనండి. వారు అట్లా మాట్లాడితే మీకు చాలా సంతోషంగా అనిపిస్తుందా ?

MR.SPEAKER: The issue is clear. We are taking up. చేతి వృత్తుల వారికి సంబంధించిన సబ్జక్ట్‌ను టేకప్ చేస్తున్నాము. ఆ తరువాత మీరు అడిగే సబ్జక్ట్‌కు సంబంధించి, లిస్టెడ్ ఎజండాలో వారి 304 ముందర వుంది, రెండోది మీది వుంది. వారు చెబుతున్నారు, మా 304 హాఫ్ యాన్ అవర్‌లో కంప్లీట్ చేసేసి మీది తీసుకుందామని చెప్పారు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ హౌజ్‌లో ఉదయం 8.30 గంటల నుంచీ ఇదే సబ్జక్ట్ జరుగుతోంది. మధ్యలో కొన్ని డవలప్‌మెంట్స్ వచ్చాయి. ఆ డవలప్‌మెంట్స్‌ను గురించి కమ్యూనిస్టు పార్టీల వారు మాట్లాడారు. నేను మీ దృష్టికి తీసుకొచ్చేది, నేను మామూలుగా మాట్లాడితేనే మీరు అసహనాన్ని ప్రదర్శిస్తున్నారు. రోశయ్య గారు లేచి ' ఛీ ', ' ఛీ ', అని మా గురించి చాలా దారుణంగా మాట్లాడినా మీరు ' ఇది తప్పు, మీరు అట్లా మాట్లాడకండని ' కాని, లేకపోతే ' నేను ఎక్స్‌పంజ్ చేస్తానని ' కాని ఒక్క మాట కూడా అనలేదు. మీరు ఒకసారి ఆలోచించండి. మీరు ఆయనకు అసలు మైక్ కట్ చేయలేదు. నేను ఎవరినీ ఈ హౌజ్‌లో దూషించడం కాని, అసభ్య పదజాలం ఉపయోగించి మాట్లాడడం కాని చేయడం లేదు. కాని మీరు నాకు మైక్ కట్ చేస్తారు.

మ.12.40

తమరు మా మనోభావాలు కూడా అర్థం చేసుకోవాలి. మేము హౌజ్‌కి వచ్చామంటే, ప్రజల సమస్య మీద స్పందించడానికి వచ్చాము. ఇంకొకటి కాదు. రూలింగ్ పార్టీ ముఖ్యంగా, రోశయ్యగారికి వయస్సుతోబాటు కోపం, ఆగ్రహం ఉంది. దానికి బాధ పడడం లేదు. ఆయన విజ్ఞతకే వదిలిపెడుతున్నాను. ఆర్జిజన్స్ గురించి చర్చ అయిన తరువాత టెండర్స్ గురించి టేకప్ చేద్దాము. మేము సహకరిస్తాము. మీ మీద నమ్మకం ఉంది. దయచేసి ఆ విధంగా ఒక్కసారి అనౌన్స్ చేయాలని కోరుతున్నాము.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి: ఎక్సైజ్ స్టేట్‌మెంట్ కావాలి. డిస్కషన్ కావాలి. దానికి నాలుగు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. ఎక్సైజ్ స్టేట్‌మెంట్ ఇప్పుడు వద్దా. చెప్పమనండి? ఎక్సైజ్ స్టేట్‌మెంట్ కోసం ఎంతో సమయం వృధా చేశారు. ఏదో పేపర్లో వచ్చింది, రాత్‌గయి, బాత్ గయి అన్నట్లు నిన్న ఎక్సైజ్ స్టేట్‌మెంట్ గురించి సమయం వృధా చేశారు. ఈ రోజు టెండర్స్ గురించి సమయం వృధా చేశారు. కన్‌సిస్‌టెన్సీ ఉండాలి. ఆర్జిజన్స్ అయిన తరువాత ఎక్సైజ్ స్టేట్‌మెంట్‌కి మినిస్టర్‌గారు రెడీగా ఉన్నారు. నాలుగు రోజుల నుండి వారు ప్రిపేర్ అయి ఉన్నారు. మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.ఆ తరువాత వారు చెప్పినట్లు తీసుకుంటే మాకు అభ్యంతరం లేదు. లేకుంటే, అపోజిషన్ పార్టీవారు మాకు ఎక్సైజ్ స్టేట్‌మెంట్ వద్దు, ప్రభుత్వంలో ఎటువంటి పొరపాటు జరగలేదు. మాకు అవసరం లేదని వారిని చెప్పమనండి.

MR. SPEAKER: The Leader of the Opposition has come out with a suggestion. He says that after the issue of artisans his 304 has to be taken up. ఉదయం నుండి చర్చ జరుగుతోంది. Since morning I have been making a regular appeal. అజెండా స్టార్ట్ చేయండి. వే అవుట్ ఫైండ్ చేద్దాము. వే అవుట్ అనడానికి కారణం ఏమంటే, అజెండా ప్రకారంగా వారిది 304 లిస్టెడ్ ఉంది. రెండవది మీది ఉంది. ఆ విధంగా సిట్యుయేషన్ ఉంటే, నార్మల్‌గా ఒక రిక్వెస్ట్ వస్తుంది. మొదలు మాది కావాలంటే You request the party and if they concede it will be taken up. In the meanwhile సి.పి.యం వారు వెళ్లి మాట్లాడారు. ప్రతీ అరగంటకు, గంటకూ the mood of the House is changing. ప్రతిసారీ ఎవరి పట్టు వారు పడుతున్నారు. I am trying to bring in some kind of flexibility. In order to bring about

flexibility let the House begin atleast some agenda. మొదలయితే ఏదో చర్చకు రానివ్వండి. ఫైనల్‌గా క్వశ్చన్ అవర్ పోయింది. కనీసం రూరల్ ఆర్టిజన్స్ గురించి చర్చ ప్రారంభం చేద్దాము. చర్చ ప్రారంభమయిన తరువాత ఐటెం ఏ విధంగా, ఎలా టేకప్ చేయాలనేది మాట్లాడుదాము. That is the only plea before the House. ముందుగా రూరల్ ఆర్టిజన్స్ గురించి చర్చ కానివ్వండి. దాని మీద ఎవరికీ అభ్యంతరం లేదు. ఆ చర్చ ప్రారంభం కానివ్వండి. Let the discussion on rural artisans begin.చేతి వృత్తి కార్మికుల మీద చర్చ ప్రారంభమయిన తరువాత we will find a way out. అలా కాకుండా, ఏదో మొదలు అష్యూరెన్స్ ఇచ్చిన తరువాత మిగతావి నడిపిద్దామని చెప్పడం బాగుండదు. If you have any objection you are well within your right to raise objection. కాబట్టి రూల్స్ ప్రకారంగా పోకుండా ఒక రిక్వెస్ట్ రూపంగా పోవాలి. అలా ఏదో సభలో చర్చ జరుగుతూ ఉన్నప్పుడు, నేను ఫ్లోర్ లీడర్స్‌తో, మిగతా వారితో మాట్లాడి చర్చించుకోవచ్చు. లేకుంటే, ఇది చెప్పే వరకూ కాదు, లేదు అంటే కష్టం. If I go as per the rules it is not possible to bring your 304. I can call the floor leaders. It becomes difficult for the Chair. My request is let the rural artisans issue be taken up. Subsequently, I will sort it our and work it out.

శ్రీ తమ్మినేని వీరభద్రంః ఈ చర్చ ప్రారంభించాలని మేము ప్రతిపాదించాము. చేతి వృత్తులకు సంబంధించిన వారిది రావాలనే స్వార్థంతో రాజీ ప్రతిపాదనలతో వారి దగ్గర, మీ దగ్గర తిరిగాము. లేకుంటే, ఇంత పెద్ద ప్రభుత్వానికి, ఇంత పెద్ద ప్రతిపక్షానికి రాజీ చేసి వారి, వీరి మనస్తత్వాలను సరిచేసి చక్కబెట్టే శక్తి మాకు లేదు. వాస్తవం, ఈ రోజు మా అజెండా ఉంది. చేతి వృత్తుల వారికి అన్యాయం జరుగుతోంది. ఈ చర్చను సాగనివ్వండి. తరువాత బి.ఏ.సిలో మాట్లాడుదాము. వారి ఛాంబర్‌లో మాట్లాడదాము ఓ.కె. మీరు ఒప్పుకుంటే మంచిది. ఇటు వీరిని లెమ్మంటారు, అటు వారు లేస్తారు.అడ్డు పడతారు. మమ్ములను మాట్లాడనివ్వరు. బలి అయ్యేది మేము. పెద్దలు రోశయ్యగారు కనికరించాలి. దయతలచాలి. చర్చ కావాలంటే వారు అంగీకరిస్తే, తాము అంగీకరిస్తామన్నారు. వారి అంచనా ప్రకారంగా, టెండర్స్ ముందు అంటారు, చేతి వృత్తులు ముందు ఒప్పుకోరని అంచనా. కానీ వీరు కూడా ఎంత మొండి పట్టుపట్టారో. బాబుగారి గదిలోకి వెళ్లి వారి, వీరి కోసం కాదు. మా చేతి వృత్తుల కార్మికుల సమస్య. అది చర్చించాలని చెప్పాము. ఈ రాష్ట్రంలో 50, 60 శాతం వరకూ చేతి వృత్తుల వారు అన్యాయానికి గురవుతున్నారు. వారి సమస్యలు చర్చకు రావడం లేదు. పెద్దల అల్లరే జరుగుతోంది. మా ఆవేదన అంతా చర్చ కోసం అని వారి, వీరి కాళ్ల దగ్గరకు పోయాము. వారూ, వీరు ఒప్పుకున్నారు. ఒప్పుకున్నవారు ఇక్కడ మాట తప్పుతున్నారు. ఇది న్యాయమా? సభను ఎందుకు జరగనివ్వరు? పెద్ద వారు కాబట్టి వారికే హక్కు ఉందా, మాకు హక్కు లేదా? టెండర్ గురించి చర్చిస్తే వారికి పోయేదేమిటి? చేతి వృత్తుల వారికి సంబంధించి చర్చిస్తే వీరికి పోయేదేమిటి? దాని కోసం పట్టుదల వదలాలి. ఇప్పటికయినా స్పెసిఫిక్‌గా ఒక ప్రతిపాదన వారి ముందు ఉంది. మా చర్చ వచ్చేటట్లు చేయండి. ఏమయినా చేయండి. మా చర్చ జరగాలంటే ఏమి ఒప్పుకోవాలో అది ఒప్పుకోండి. మా చర్చ ఈ రోజు జరగాలని కోరుతున్నాను.

MR. SPEAKER: I will call you. This is not the forum to discuss all these things. I will call you. నోముల నర్సింహయ్యగారు, అదే మొదలు పెట్టండి.

(తెలుగు దేశం పార్టీ వైపు నుండి తీవ్ర అభ్యంతరాలు )

నేను మళ్లీ పిలుస్తాను. నేను ప్రతి ఒక్కరిని పిలుస్తాను. ఈలోపు ఈ చర్చ ప్రారంభించనివ్వండి. నేను అందరిని పిలుస్తాను. వారిని చర్చ మొదలుపెట్టనివ్వండి. నేను పిలుస్తాను. చర్చ కానివ్వండి, నేను పిలుస్తాను. ఈ ఇష్యూ క్లియర్‌గా ఉంది.

నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఇప్పుడే మేము చెప్పాము. బి.ఏ.సి.కి సంబంధించిన ప్రతీ అంశాన్ని కూడా ఇక్కడే గంటల తరబడి చర్చిస్తే ఎలా అవుతుంది? మాట్లాడదామంటున్నారు.

మిస్టర్ స్పీకర్: ఈ చర్చ ప్రారంభించిన తరువాత అందరిని పిలిపించి మాట్లాడతాను. Let the debate begin. I am trying to find a way out. I am calling all of you to my Chambers. ఇక్కడ ఈ సమస్య పరిష్కారం కాదు. I will call you to my Chambers. ఈ చర్చ ప్రారంభం కానివ్వండి. వారు చర్చించే సమయంలో పిలుస్తాను. This is very clear. దేవేందర్‌గౌడ్ గారికి విజ్ఞప్తి చేసేదేమంటే, ఈ చర్చ మొదలు పెట్టనివ్వండి.

నోముల నర్సింహయ్యగారూ, మీరు మాట్లాడండి.

( అంతరాయం )

Let the debate take place. I will call you to my Chambers and discuss. In the meanwhile let the debate begin. ఈ విధంగా అయితే చర్చించడం కాదు. I will call all of you and discuss. In the meanwhile let the debate begin. చర్చ ప్రారంభం కానివ్వండి. Any difficulty I will sort out. ఏమైనా ఇబ్బంది లాంటిది ఉంటే I will sort out. నోముల నర్సింహయ్యగారూ మాట్లాడండి.

( అంతరాయం )

చర్చ ప్రారంభించనివ్వండి. అప్పుడు నేను మిమ్ములను నా రూమ్‌కి పిలిపిస్తాను. మీ అందరిని పిలుస్తాను. చర్చ నడిచే సమయంలో మీ అందరిని నా దగ్గరకు పిలిపిస్తాను.

(At this juncture the Hon'ble Members of the TDP were standing in their seats.)

MR. SPEAKER: Please take your seats. Once again I am making clear. Let the debate begin. I will call you. It cannot be resolved on the Floor of the House. I am sorry. This is not a good practice. If there is some impasse it has to be resolved outside and not here. It cannot be discussed here. This is not the forum. Please take your seats.

(At this stage, the Hon'ble Members of the TDP were raising the slogan of 'We want justice' repeatedly.)

మ. 12.40

మిస్టర్ స్పీకర్ :- ముందు చర్చ జరగనీయండి. చర్చ జరిగే సమయంలో మిమ్మల్ని పిలిచి మాట్లాడతాను. హనుమంతరావు గారు మీరు చేతివృత్తుల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ సాగించండి.

(అంతరాయం)

శ్రీ ఎమ్. హనుమంతరావు (మంగళగిరి) :- అధ్యక్షా, ఈనాడు శాసనసభలో చేతి వృత్తుల వారి విషయమై చర్చించడమన్నది చాలా ముఖ్యమైన అంశమని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

MR. SPEAKER: In this way it cannot go. I call all Floor Leaders. చేతి వృత్తుల వారి సమస్యలపై చర్చిద్దాం. I will call all of you once again. దీనిపై చర్చ స్టార్ట్ కానీయండి.Yes, Hanumantha Rao garu.

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు 'టెండర్ల అవినీతిపై చర్చ జరగాలి' అంటూ పలుమార్లు నినాదాలు చేశారు)

(అంతరాయం)

శ్రీ ఎమ్. హనుమంతరావు :- ఇది ముఖ్యమైన అంశం. దీని పై చర్చ ఎంతో అవసరం. ఈ చర్చ జరాగితే బాగుంటుందని ప్రజలు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. మీరంతా కూడా ఈ చర్చలో పాల్గొనాలి.

(Interruptions)

MR. SPEAKER:It is nearing 1.30 P.M. This is the last appeal. Otherwise, I will put the Demands to guillitine.

(Interruptions)

MR. SPEAKER: The Cut-Motions from 99 to 1476 are before the House.

## 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన సెం. **XVIII** | **(18)** | - | గృహనిర్మాణం |
| అభ్యర్థన సెం. **XXII** | **(22)** | - | గిరిజన సంక్షేమం |
| అభ్యర్థన సెం. **XXV** | **(25)** | - | మహిళా, శిశు సంక్షేమం, వికలాంగుల సర్వేమం |
| అభ్యర్థన సెం. **XXIV** | **(24)** | - | అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం |
| అభ్యర్థన సెం. **XXI** | **(21)** | - | సాంఘిక సంక్షేమం |
| అభ్యర్థన సెం. **XXIII** | **(23)** | - | వెనుకబడిన తరగతుల సంక్షేమం |
| అభ్యర్థన సెం. **XXXV** | **(35)** | - | ఇంధనం |
| అభ్యర్థన సెం. **XXXIII** | **(33)** | - | పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల |
| అభ్యర్థన సెం. **XXXIV** | **(34)** | - | చిన్నతరహా నీటిపారుదల |
| అభ్యర్థన సెం. **XI** | **(11)** | - | రోడ్లు, భవనాలు, ఓడరేవు |
| అభ్యర్థన సెం. **XXXI** | **(31)** | - | పంచాయతీరాజ్ |
| అభ్యర్థన సెం. **XVII** | **(17)** | - | పురపాలక, పట్టణాభివృద్ధి |
| అభ్యర్థన సెం. **XXX II** | **(32)** | - | గ్రామీణాభివృద్ధి |
| అభ్యర్థన సెం. **VI** | **(6)** | - | ఆబ్కారి పాలన |
| అభ్యర్థన సెం. **X (10)** | | - | హోం పాలన |
| అభ్యర్థన సెం. **VII** | **(7)** | - | వాణిజ్య పన్నుల నిర్వహణ |
| అభ్యర్థన సెం. **V (5)** | | - | రెవిన్యూ, రిజిస్ట్రేషన్, సహాయం |
| అభ్యర్థన సెం. **VIII** | **(8)** | - | రవాణానిర్వహణ |
| అభ్యర్థన సెం. **XXXIX** | **(39)** | - | ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు |
| అభ్యర్థన సెం. **XL** | **(40)** | - | ప్రభుత్వరంగ సంస్థలు |
| అభ్యర్థన సెం. **XXXVII** | **(37)** | - | పర్యాటన,కళలు, సంస్కృతి |
| అభ్యర్థన సెం. **XXXVI** | **(36)** | - | పరిశ్రమలు, వాణిజ్యం |
| అభ్యర్థన సెం. **XXVI** | **(26)** | - | మతసంబంధ ధర్మాదాయాల నిర్వహణ |
| అభ్యర్థన సెం. **XXIX** | **(29)** | - | అడవులు, శాస్త్ర , సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం |
| అభ్యర్థన సెం. **XX** | **(20)** | - | కార్మిక, ఉపాధి కల్పన |

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. **XVI** | **(16)** | – | వైద్యం, ఆరోగ్యం |
| అభ్యర్థన నెం. **XII** | **(12)** | – | పాఠశాల విద్య |
| అభ్యర్థన నెం. **XIX** | **(13)** | – | ఉన్నత విద్య |
| అభ్యర్థన నెం. **XV** | **(15)** | – | క్రీడలు, యువజన సేవలు |
| అభ్యర్థన నెం. **XIV** | **(14)** | – | సాంకేతిక విద్య |
| అభ్యర్థన నెం. **II** | **(2)** | – | గవర్నరు, మంత్రి మండలి |
| అభ్యర్థన నెం. **III** | **(3)** | – | న్యాయ పాలన |
| అభ్యర్థన నెం. **IV** | **(4)** | – | సాధారణ పాలన, ఎన్నికలు |
| అభ్యర్థన నెం. **XIX** | **(19)** | – | సమాచార, పౌరసంబంధాలు |
| అభ్యర్థన నెం. **I** | **(1)** | – | రాష్ట్ర శాసన మండలి |
| అభ్యర్థన నెం. **IX** | **(9)** | – | విత్తపాలన, ప్రణాళిక, సర్వేలు, గణాంకాలు |

(ఆమోదించబడినవి)

MR. SPEAKER: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 724,70,39,000/- under Demand No. XVIII - Housing."

"That the Government be granted a sum not exceeding Rs. 634,80,45,000/- under Demand No. XXII - Tribal Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 561,81,42,000/- under Demand No. XXV - Women, Child and Disabled Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 49,12,21,000/- under Demand No. XXIV - Minority Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 1016,16,66,000/- under Demand No. XXI - Social Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 300,78,81,000/- under Demand No. XXIII - Backward Classes Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 2191,31,94,000/- under Demand No. XXXV - Energy."

"That the Government be granted a sum not exceeding Rs. 7847,30,90,000/- under Demand No. XXXIII - Major and Medium Irrigation."

"That the Government be granted a sum not exceeding Rs. 622,10,48,000/- under Demand No. XXXIV - Minor Irrigation."

"That the Government be granted a sum not exceeding Rs. 1362,79,29,000/- under Demand No. XI - Roads, Buildings and Ports."
"That the Government be granted a sum not exceeding Rs. 1715,69,40,000/- under Demand No. XXXI - Panchayat Raj."

"That the Government be granted a sum not exceeding Rs. 1415,75,80,000/- under Demand No. XVII - Municipal Administration and Urban Development."

"That the Government be granted a sum not exceeding Rs. 809,57,71,000/- under Demand No. XXXII - Rural Development."

"That the Government be granted a sum not exceeding Rs. 143,94,13,000/- under Demand No. VI - Excise Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 1494,98,80,000/- under Demand No. X - Home Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 216,97,43,000/- under Demand No. VII - Commercial Taxes Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 727,64,80,000/- under Demand No. V - Revenue, Registration and Relief."

"That the Government be granted a sum not exceeding Rs. 73,83,50,000/- under Demand No. VIII - Transport Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 82,30,46,000/- under Demand No. XXXIX - Information Technology and Communications."

"That the Government be granted a sum not exceeding Rs. 26,04,08,000/- under Demand No. XXXX - Public Enterprise."

"That the Government be granted a sum not exceeding Rs. 95,98,11,000/- under Demand No. XXXVII - Tourism, Art and Culture."

"That the Government be granted a sum not exceeding Rs. 380,73,08,000/- under Demand No. XXXVI - Industries and Commerce."

"That the Government be granted a sum not exceeding Rs. 19,44,86,000/- under Demand No. XXVI - Administration of Religious Endowments."

"That the Government be granted a sum not exceeding Rs. 419,61,85,000/- under Demand No. XXIX - Forest, Science, Technology and Environment."

"That the Government be granted a sum not exceeding Rs. 132,54,79,000/- under Demand No. XX - Labour and Employment."

"That the Government be granted a sum not exceeding Rs. 1824,47,54,000/- under Demand No. XVI - Medical and Health."

"That the Government be granted a sum not exceeding Rs. 4504,60,59,000/- under Demand No. XII - School Education."

"That the Government be granted a sum not exceeding Rs. 1006,81,16,000/- under Demand No. XIII - Higher Education."

"That the Government be granted a sum not exceeding Rs. 192,20,67,000/- under Demand No. XV - Sports and Youth Services."

"That the Government be granted a sum not exceeding Rs. 163,84,12,000/- under Demand No. XIV - Technical Education."

"That the Government be granted a sum not exceeding Rs. 13,96,66,000/-

under Demand No. II - Governor and Council of Ministers.

"That the Government be granted a sum not exceeding Rs. 256,87,74,000/- under Demand No. III - Administration of Justice."

"That the Government be granted a sum not exceeding Rs. 145,87,89,000/- under Demand No. IV - General Administration and Elections."

"That the Government be granted a sum not exceeding Rs. 47,88,25,000/- under Demand No. XIX - Information and Public Relations."

"That the Government be granted a sum not exceeding Rs. 36,65,47,000/- under Demand No. I - State Legislature."

"That the Government be granted a sum not exceeding Rs. 5022,94,56,000/- under Demand No. IX - Fiscal Administration, Planning, Surveys and Statistics."

(Pause)

The motion was adopted and the Demands were granted.

## 2004-2005 సం.పు అనుబంధ వ్యయపు అంచనాలపై చర్చ

SRI K. ROSAIAH: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 2408,79,68,000/- for further expenditure in the year 2004-2005 as per the Heads of Demands shown in the Notice dated 24th March, 2005."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 2408,79,68,000/- for further expenditure in the year 2004-2005 as per the Heads of Demands shown in the Notice dated 24th March, 2005."

(Pause)

The motion was adopted and the Supplementary Estimates of expenditure for 2004-2005 were granted.

MR. SPEAKER: The House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 12.50 P.M to meet again at 8.30 A.M on Wednesday, the 30th March, 2005.)